ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -239 | పేజీలు - 12 | వెల - 03/- | మంగళవారం 9 డిసెంబర్ 2025




## రాజ్యసభలో ఇండిగో రగడ

**ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం:**

**రామ్మోహన్ నాయుడు**

న్యూఢిల్లీ,**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇది పూర్తిగా ఇండిగో సంస్థ అంతర్గత సమస్యల వల్లే తలెత్తిందని, ప్రభుత్వ నిబంధనల వల్ల కాదని ఆయన స్పష్టం చేశారు.**మిగతాది 2లో..**




# 10.91 శాతం జీఎస్‌డీపీ వృద్ధి

## గణాంకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

**ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం**

**వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన**


**కొన్ని కంపెనీలు రాష్ట్రాన్ని వీడాయి**

**ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది**

**ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం**

**ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు**

అమరావతి,**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. ? .**మిగతాది 2లో..**



## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

**150 ఏళ్ల ప్రస్థానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం**



**వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం**

**అదే స్పూర్తితో వందేమాతర గీతం రచన**

**దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ**

**ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది**

**బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది**

**కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు**

**జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ**

న్యూఢిల్లీ,**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ..**మిగతాది 2లో..**

## 8వ వేతన సంఘంతో కోటి మందికి పైగా లబ్ధి



**50 లక్షల ఉద్యోగులు, 69 లక్షల పెన్షనర్లకు ప్రయోజనం**

**పే కమిషన్ అమలుపై లోక్‌సభలో కేంద్రం స్పష్టత**

**సిఫార్సుల ఆమోదం తర్వాత నిధులు కేటాయిస్తామని వెల్లడి**

న్యూఢిల్లీ,**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా ఉద్యోగులు, దాదాపు 69 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారని సోమవారం పార్లమెంటుకు తెలియజేసింది.లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు**మిగతాది 2లో..**

## తిరుపతి ఘటనపై హెూంమంత్రి అనిత సీరియస్..

**దర్యాప్తు కోసం ఒడిశాకు ప్రత్యేక బృందం**

**తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై స్పందించిన హెూంమంత్రి అనిత**

**కేసు పురోగతిపై తిరుపతి ఎస్పీతో ఫోన్‌లో ఆరా**

**నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ**



## సీఎంఆర్ డెలివరీలో ఏపీ పనితీరుపై కేంద్రమంత్రి నుంచి ప్రశంసలు

**కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో నాదెండ్ల మనోహర్ భేటీ**

**జనవరి నుంచి అదనంగా గోధుమలు, రాగుల కేటాయింపునకు అంగీకారం**

**క్యూఆర్ కోడ్‌తో బియ్యం ట్రాకింగ్ అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ గుర్తింపు**

**ధాన్యం సేకరణ వేగవంతం.. రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు**

**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం సేకరణ, పౌరసరఫరాల వ్యవస్థ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను సకాలంలో, స్థిరంగా కేంద్రానికి అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కొనియాడారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, .**మిగతాది 2లో..**



## సైబర్ కమెండోలుగా ట్రైనీ కానిస్టేబుళ్లు

**సైబర్, ఆర్థిక మోసాలపై నిపుణులతో క్లాసులు**

**'ఐ గాట్ కర్మయోగి' యాప్‌తో వీలైనప్పుడల్లా వినొచ్చు**

**16న దేశంలోనే నంబర్ వన్ శిక్షణకు సీఎం శ్రీకారం**


**సంక్రాంతి నుంచి సేవలన్నీ ఆన్‌లైన్: సీఎం**

అమరావతి, **డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** లాఠీ పట్టుకో.. దొంగల్ని వెంబడించు అనేది పాత ధోరణి!.. డేటా సేకరించు.. నేరస్థుల ఆట కట్టించు.. ఇదీ ఏపీలో వైవిధ్యమైన నూతన పోలీసింగ్ విధానం! మహిళల మెడలో బంగారు చైన్లు లాక్కెళ్లే స్నాచర్స్‌నే కాదు.. అమాయకుల అకౌంట్లో లక్షలు దోచేసే ముసుగు దొంగల్ని కూడా పట్టుకునేందుకు రాష్ట్ర పోలీసుల శాఖ నడుం బిగిస్తోంది. ఫ్యూడల్ పోలీసింగ్‌కు టాటా చెప్పి హ్యూమన్ టచ్ తీసుకొస్తామంటున్న పోలీసు ఉన్నతాధికారులు ట్రైనీ కానిస్టేబుళ్లను సైబర్ కమెండోలుగా తీర్చి దిద్దబోతున్నారు. శారీరక దృఢత్వంతో .**మిగతాది 2లో..**



## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**




హైదరాబాద్,**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**ఫ్యూచర్ సిటీలో వంతారా జూపార్క్ ఏర్పాటు**

**ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం**

**విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం**

హైదరాబాద్,**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ఖ్యాతిని ఘనంగా చాటేలా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ, ఆర్థిక సదస్సు కోసం దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. రేపటి సమిట్ కోసం ఇంకా పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలి వస్తున్నారు. . భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఈ సమిట్ లో అంచనా కు మించి తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు చేసుకుంది. సోమవారం ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల **2లో..**



# 10.91 శాతం జీఎస్‌డీపీ వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)
విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలుగుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు. ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు
చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట,




ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ.9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ÷వ్ ఉన్న ఎడ్యూకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా.. 2025-26 తొలి అర్ధ సంవత్సరం అలాగే 2వ త్రైమాసికం ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి ఆదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## రాజ్యసభలో ఇండిగో రగడ

(మొదటి పేజీ తరువాయి)
పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. "ఇండిగో సంక్షోభాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలో ఉన్న లోపాలే. కొత్తగా తెచ్చిన విమాన సిబ్బంది పనివేళల పరిమితి నిబంధనలతో ఎలాంటి సంబంధం లేదు" అని రామ్మోహన్ నాయుడు వివరించారు. అందరితో చర్చించిన తర్వాతే ఈ నిబంధనలు రూపొందించామని, డిసెంబర్ 3 వరకు సర్వీసులు సజావుగానే నడిచాయని గుర్తుచేశారు. ఈ సంక్షోభం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న తీవ్ర అసౌకర్యానికి చింతిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో, విమాన టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సభకు హామీ ఇచ్చారు. అయితే, మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంతో విపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం మధ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రస్తుతం సమావేశాలు కొనసాగుతున్నాయి.

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం


(మొదటి పేజీ తరువాయి)
బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమీతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు.

## తిరుపతి ఘటనపై హోంమంత్రి అనిత సీరియస్..

**దర్యాప్తు కోసం ఒడిశాకు ప్రత్యేక బృందం**

**తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత**

**డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):**
తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హోంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో



భాగంగా సాక్ష్యాధారాలు, ఇతర కీలక సమాచారం సేకరించేందుకు ఒక ప్రత్యేక పోలీసు బృందాన్ని ఒడిశాకు పంపినట్లు అనిత వెల్లడించారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆమె హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను హోంమంత్రి ఆదేశించారు.

## సీఎంఆర్ డెలివరీలో ఏపీ పనితీరుపై కేంద్రమంత్రి ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)
ఆ శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి ఢిల్లీలో సోమవారం నాడు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, ప్రజా పంపిణీ వ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలను మనోహర్ ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వివరించారు.
2025-26 ఖరీఫ్ సీజన్‌కు గాను ఏపీకి 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరణ లక్ష్యాన్ని కేంద్రం నిర్దేశించగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. కేవలం 25 రోజుల వ్యవధిలోనే 2.69 లక్షల మంది రైతుల నుంచి 17.37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, రోజువారీ సేకరణ 90,000 మెట్రిక్ టన్నులకు చేరిందని మంత్రి మనోహర్ తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో రైతుల ముంగిటకే వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా 24 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. ఇందుకోసం 7.87 కోట్ల గోనె సంచులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వ పనితీరును అభినందించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, పలు కీలక అంశాలకు ఆమోదం తెలిపారు. సీఎంఆర్ డెలివరీలను మరింత సులభతరం చేసేందుకు వీలుగా ఎఫ్‌సీఐ నుంచి అదనపు నిల్వలకు అనుమతి ఇచ్చారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రజల కోసం జనవరి నుంచి అదనంగా గోధుమలు, రాగులు కేటాయించడానికి అంగీకరించారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆగస్టు నుంచి 16,000 మెట్రిక్ టన్నుల రాగులను పంపిణీ చేస్తున్నామని, జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రాగులు, గోధుమ పిండి అందిస్తామని మనోహర్ తెలిపారు.
టెక్నాలజీ వినియోగంలో ఏపీ ముందంజ
మధ్యాహ్న భోజన పథకం (%వీణవీ%) బియ్యం సరఫరాలో పూర్తి పారదర్శకత కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత బ్యాగ్ ట్రాకింగ్ వ్యవస్థను అమలు చేసిన దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి మనోహర్ కేంద్రానికి నివేదిక అందించారు. ఈ విధానం ద్వారా రైతు, మిల్లర్, గోడౌన్ల నుంచి ప్రతి బస్తాను ట్రేస్ చేసే అవకాశం ఉందని వివరించారు. ఇదే విధానాన్ని జనవరి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యానికి కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలనే సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అరటి వంటి కొన్ని పంటలకు ఊహించని దిగుబడి రావడం వంటి సమస్యలపై ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశామని, పొగాకు, మామిడి, పత్తి రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుందని మనోహర్ పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు భూ కేటాయింపులు కూడా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

## రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

(మొదటి పేజీ తరువాయి)
పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళవారం ఐటీ , వినోదం సెక్టార్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. తొలిరోజు జరిగిన సమ్మిట్ కు రెండు వందల మంది విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ కు దేశ ,విదేశాల నుంచి నాలుగు వేల మంది హాజరవుతారని అంచనా. తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాల న్నదే తమ ఆశయమని సిఎం స్పష్టం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇదిలావుంటే ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వయంగా ఆయన కారు నడిపారు.

## 8వ వేతన సంఘంతో కోటి మందికి పైగా లబ్ధి

(మొదటి పేజీ తరువాయి)
కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 8వ వేతన సంఘం అమలు ఎప్పటి నుంచి ఉంటుంది, దాని విధివిధానాలు, 2026-27 బడ్జెట్‌లో నిధుల కేటాయింపు వంటి అంశాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, పే కమిషన్ అమలు తేదీని ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. వేతన సంఘం ఏర్పాటైన నాటి నుంచి 18 నెలల్లోగా తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వేతన సంఘం సిఫార్సులను పరిశీలించి, ఆమోదించిన తర్వాత వాటి అమలుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని పంకజ్ చౌధరి హామీ ఇచ్చారు. "ఆమోదించిన సిఫార్సుల అమలుకు ప్రభుత్వం తగినన్ని నిధులను అందుబాటులో ఉంచుతుంది. సిఫార్సుల రూపకల్పనకు సంబంధించిన పద్ధతులు, విధివిధానాలను కమిషనే రూపొందిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేసినట్లు, దాని విధివిధానాలను కూడా ఖరారు చేసినట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, ఇతర సేవా నిబంధనలకు సంబంధించిన అన్ని అంశాలను ఈ కమిషన్ పరిశీలించి, సిఫార్సులు చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టం చేసింది.

## సైబర్ కమెండోలుగా ట్రైనీ కానిస్టేబుళ్లు

(మొదటి పేజీ తరువాయి)
పాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచేందుకు ఈ నెల 16న శ్రీకారం చుడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా మంగళగిరిలోని ఏపీ పోలీస్ బెటాలియన్స్‌లో 5,551మంది యువత తొమ్మిది నెలల కఠోర, నైపుణ్య శిక్షణకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలోని డీటీసీలు, పీటీలు, ఏపీఎస్పీ బెటాలియన్లు మొత్తం 20 కేంద్రాల్లో ఈ నెల 22 నుంచి పూర్తి స్థాయిలో శిక్షణకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లూ చేసింది. కూటమి ప్రభుత్వం 6,024 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసింది. ఇప్పుడు అన్ని జిల్లాల్లోనూ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసి పీటీసీలతో పాటు డీటీసీల్లో మూడు వేల మందికి పైగా సివిల్ కానిస్టేబుళ్లుగా ఇప్పుడు శిక్షణ ఇవ్వనున్నారు. మరోవైపు 2,500మందికి ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా బెటాలియన్లలో శిక్షణకు ఏర్పాట్లు చేశారు. వీరిలో 810మంది బీటెక్, ఎంటెక్, బీసీఏ లాంటి టెక్నికల్ కోర్సులు చేసిన విద్యావంతులు ఉండగా, డిగ్రీ పట్టభద్రులు 4,051మంది. ఎంబీఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎల్ఎల్‌బీ, ఎంఏ లాంటి ఉన్నత విద్య చదివిన వాళ్లు కూడా ఉన్నారు.
ఇలాంటి మానవ వనరుల్ని సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలను ఎదుర్కొనే సుశిక్షిత పోలీసులుగా తీర్చిదిద్దబోతున్నారు. మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలోని టెక్ టవర్‌లో ఒక ప్రత్యేక స్టుడియో ఏర్పాటు చేశారు. అక్కడికి సైబర్ నిపుణులతో పాటు ఫోరెన్సిక్, ఇన్వెస్టిగేషన్, ఆర్థిక మోసాలు, మహిళలపై అఘాయిత్యాలు.. తదితర నేరాలపై అవగాహన ఉన్న నిపుణులతో ఆన్‌లైన్‌లో క్లాసులు చెప్పిస్తారు. కేంద్ర హోంశాఖ తీసుకొచ్చిన 'ఐ గాట్ కర్మయోగి' యాప్‌ను ఏపీలోని ప్రతి పోలీసు ఆండ్రాయిడ్ మొబైల్స్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. డిజిటల్ ఫోరెన్సిక్, క్రిమినాలజీ, సైబర్ నేరాలు తదితర సవాళ్లను అధిగమించేందుకు కర్మయోగి యాప్ ఉపయోగపడుతుందని పోలీసు శిక్షణ విభాగం డీఐజీ సత్య యేసుబాబు తెలిపారు

# రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ డిమాండ్

**గుంతకల్ , డిసెంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** రైతులు పండించిన అరటి, పత్తి ,మొక్కజొన్న, ఉల్లిగడ్డ పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ పేర్కొన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, రైతులను ఆదుకోవాలని కోరారు. సోమవారం గుంతకల్ రెవిన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో)కి వినతి పత్రం అందజేశారు.

**గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం**

ఈ సందర్భంగా డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాలలో రైతులు పండిస్తున్న అరటి పత్తి మొక్కజొన్న ఉల్లిగడ్డలు పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా ప్రభుత్వం పై పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఘోర వైఫల్యం చెందినదన్నారు. దీని ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయితే వ్యాపారస్తులు, మండి ఓనర్లు కలిసి కుమ్మక్కై అరటి కిలో రూపాయి రెండు రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. పంట మీద పెట్టిన పెట్టుబడులు కూడా రైతులకు గిట్టుబాటు ధరలు రాకపోవడంతో తోటలోని అరటిపంటను జెసిబి లతో తొలగించుకోవడం చాలా బాధాకరమన్నారు. దీనివలన రైతులు లక్షల్లో నష్టపోతున్నారని వాపోయారు. అరటి రైతుల పరిస్థితి దారుణంగా ఉంటే బహిరంగ మార్కెట్లో మాత్రం డజన్ అరటి పండ్లు 40 నుండి 50 రూపాయలకు వ్యాపారస్తులు అమ్ముతూ ప్రజలను, రైతులను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. గుంతకల్ పట్టణంలో ఉన్న అరటి మండి ఓనర్లు, అరటిపండ్ల వ్యాపారం మీద లక్షలు రూపాయలు లాభాలను అర్జిస్తున్నారన్నారు. మార్కెట్లో పత్తి క్వింటా రూ.5 వేలు రూపాయలకు, మొక్కజొన్న క్వింటా 1500 నుండి 1700 రూపాయల వరకు, ఉల్లిగడ్డలు క్వింటా 550 కు వ్యాపారస్తులందరూ సిండికేట్ గా ఏర్పడి ధరలను తగ్గించి రైతులతో అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరలకు అమ్ముతూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



గుంతకల్ రెవెన్యూ డివిజనల్ అధికారికి వినత పత్రం అందజేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ తదితరులు

**రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలో అరటి రైతు నాగలింగం తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకొని మరణించాడని గుర్తు చేశారు. పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రైతులు మరింత నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లాలోని రైతుల పరిస్థితిని గమనించి, పై పంటలు పెట్టి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పంటలన్నింటికీ పంటల భీమాను అమలుపరచాలి కోరారు. డ్రిప్ పరికరాల కోసం అప్లై చేసుకున్న ప్రతి రైతుకు వెంటనే మంజూరు చేయాలన్నారు. వ్యాపారవస్తులు సిండికేట్ గా ఏర్పడి పంటల ధరలను తగ్గిస్తున్న వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అలాగే అరటి రైతు ఆత్మహత్య చేసుకున్న నాగలింగం కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం మంజూరు చేసి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పై సమస్యల మీద గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మెమోరాండం అందజేశారు. డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, రాందాస్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి, బాషా, నారాయణ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమం - విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం కృషి

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ

**పెద్దపాడు దామోదరం సంజీవయ్య బాల సదనంలో వసతులు, సేవలను సమీక్షించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ - బాల్య వివాహాల నివారణపై నాటిక ఆకర్షణ**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 8)** బాలల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ అన్నారు. మంగళవారం ఆమె పెద్దపాడు దామోదరం సంజీవయ్య బాల సదనాన్ని సందర్శించారు. చిన్నారులు, వసతి గృహ అధ్యాపకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా విద్యార్థులు బాల్య వివాహాల నివారణపై ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన చైర్‌పర్సన్, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం వసతి గృహంలోని డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల పడక గదులను పరిశీలించి అందిస్తున్న సదుపాయాలను సమగ్రంగా ఆరాతీశారు. విద్యార్థులతో మాట్లాడి, భోజనం, వసతులు, చదువు, పాఠశాల వాతావరణంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ, “బాల సదనాల్లో విద్యతో పాటు పిల్లల సంక్షేమం కీలకం. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహనతో పాటు, అత్యవసర సమయంలో ఎలా స్పందించాలో బోధించడం జరుగుతోంది. వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని



ధైర్యంగా, విశ్వాసంతో ఎదగాలని సూచించారు. సంబంధిత అధికారులకు వసతి గృహ నిర్వహణపై సూచనలు జారీ చేశారు.


పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, “బాల సదనంలో 48 మంది పిల్లలు ఉన్నారు. వీరికి మెరుగైన వసతులు అవసరం. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సదుపాయాలు కల్పిస్తాం” అన్నారు. బాల్యవివాహాల నివారణపై తల్లిదండ్రుల్లో, పిల్లల్లో మరింత చైతన్యం తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ రోహిణి, ఐసిడీఎస్ పీడీ విజయ తదితరులు పాల్గొన్నారు

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగం నాణ్యత పెంచాలని కలెక్టర్ ఆదేశాలు

### ప్రతికూల వార్తలకు శాఖలు తక్షణ స్పందన ఇవ్వాలి -విద్యార్థుల డ్రాప్‌ఔట్‌పై కఠిన చర్యలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 8)** జిల్లా ప్రజల అర్జీలు వేగంగా, నాణ్యంగా పరిష్కారమవ్వాలని అధికారులు కట్టుబడి పని చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల అభ్యర్థనలను స్వీకరించిన కలెక్టర్, అర్జీల పరిష్కారంపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు.

పీజీఆర్ఎస్ అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమించామని, ప్రీ%–%ఆడిటింగ్ బృందాల ద్వారా నాణ్యతను మరింత మెరుగుపరుస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. లాగిన్‌లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి, ప్రతి అర్జీదారితో సంబంధిత అధికారి నేరుగా మాట్లాడి స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు అధిక అర్జీలు వస్తున్నందున, వీటి పరిష్కారంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ప్రతిరోజూ పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి నివేదిక పంపాలని కలెక్టర్ హితవు పలికారు. వీధి కుక్కలు, పందుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్న క్యాంటీన్లను ప్రతి రోజు ఉదయంసాయంత్రం పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతపై సమాచారం గ్రూప్‌లో అప్లోడ్ చేయాలని కమిషనర్‌లకు సూచించారు.

జిల్లాలో పదవ తరగతి విద్యార్థుల్లో 450 మంది పాఠశాలకు గైర్హాజరవుతున్నట్లు గుర్తించామని, విద్యార్థులను తిరిగి తరగతి గదులకు తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ, ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వలస వెళ్లిన కుటుంబాలతో మాట్లాడి విద్యార్థులను సీజనల్ హాస్టళ్లలో చేర్పించాలని సూచించారు. పదవ తరగతి కోసం ప్రత్యేకంగా రూపొందించిన 100 రోజుల విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

డ్రాప్‌ఔట్ అయిన ప్రతి విద్యార్థి తిరిగి పాఠశాలకు చేరే వరకు అధికారులు క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పదవ తరగతి ఫలితాల్లో శాతం పెంపు లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య ప్రముఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

### -బాల్యవివాహాలపై 1098 కు ఫిర్యాదు చేయవచ్చు



**శ్రీ సత్యసాయి ప్రతినిధి, డిసెంబరు 08,(రిపబ్లిక్ న్యూస్):** బాల్య వివాహ రహితంగా శ్రీ సత్యసాయి జిల్లాను తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ నందలి పీజిఆర్ఎస్ హాలులో బాల్య వివాహ ముక్త భారత్ – 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో.. మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ రూపొందించిన “బాల్య వివాహం ఆపుదాం – దేవుని కృపను పొందుదాం”అనే నినాదంతో తయారుచేసిన బాల్య వివాహాల వ్యతిరేక గోడపత్రికను ఐసీడీఎస్ పీడీ ప్రమీల రెడ్డితో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సత్యసాయి జిల్లాను పూర్తిగా బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి అధికారి, స్వచ్ఛంద సంస్థ, గ్రామస్థాయి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలన్నారు. బాల్య వివాహం ఒక తీవ్ర సామాజిక సమస్య అని తెలియజేశారు. ఇది బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. అందుకే ఎక్కడైనా బాల్యవివాహం జరిగే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందినా, తెలిసినా 1098 కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో విస్తృతమైన అవగాహన తీసుకురావాలని, ఆర్టీసీ బస్సులపై కూడా బాల్య వివాహాల వ్యతిరేక పోస్టర్లు అతికించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా అధికారులు అందరూ కలిసి బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్‌డీఓ సువర్ణ, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డీఈవో క్రిష్టప్ప, డీసీపీవో మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీధర్, సోషల్ వర్కర్ ఆనంద్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా టెట్ పరీక్ష

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం ఎడ్యుకేషన్, డిసెంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** ఈనెల 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు టెట్ (ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ – అక్టోబర్ 2025ను ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం జిల్లాలో 7 కేంద్రాలను ఎంపికచేయడం జరిగిందన్నారు. టెట్ పరీక్ష ప్రతిరోజు రెండు సెషన్లలో నిర్వహించడం జరుగుతుందని, సెషన్ 1, ఉదయం 9:30 గంటల నుంచి 12 గంటల వరకు, సెషన్ 2, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్, డిఆర్ఓ, సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీఎస్ఆర్టీసీ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు నిర్వహించాలని, అభ్యర్థుల కోసం ఆర్టీసీ వారు సరిపడే బస్సులు ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో మెడికల్ అండ్ హెల్త్ వారు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని టెట్ పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఈఓ ప్రసాద్ బాబు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మహా సమ్మేళన సభకు బుట్టా రేణుకకు ఆహ్వానం




**ఎమ్మిగనూరు, డిసెంబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గం, ఎమ్మిగనూరు పట్టణంలో జరగనున్న హిందూ సనాతన సేవా కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. సనాతన ధర్మ ప్రచారం, ఆధ్యాత్మిక చైతన్యం ప్రజల్లో వ్యాప్తి చెందాలని లక్ష్యంగా పెట్టుకొని నిర్వహిస్తున్న ఈ సభకు రేణుక ఆహ్వానం కార్యక్రమానికి విశిష్టతను, ఆధ్యాత్మిక గౌరవాన్ని చేకూర్చింది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికను శ్రీమతి బుట్టా రేణుక భర్త, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ కి, శ్రీమతి రేణుక గారి ఎమ్మిగనూరులోని శిల్పా ఎస్టేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా అందజేశారు. సమాజ చైతన్యం, ధర్మ సేవ, సాంప్రదాయ పరిరక్షణ పట్ల కట్టుబడి ఉన్న నాయకుల మధ్య జరిగిన ఈ ఆహ్వాన కార్యక్రమం సనాతన భావజాలానికి ప్రతిబింబంగా నిలిచింది. ఓకార్యక్రమ ఆహ్వాన కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కీలక నాయకులు ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు. కె. రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొరిశెట్టి మధుబాబు, నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బలరాం యాదవ్, మండల యువజన అధ్యక్షులు బి. బసిరెడ్డి, నాయకులు డాక్టర్ రామాంజనేయులు తదితరులు హాజరై నిర్వాహకులకు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సంప్రదాయ–సాంస్కృతిక మహాసభ హిందూ ధర్మ చైతన్యాన్ని ప్రజల్లో మరింత బలోపేతం చేసే వేదికగా నిలవనుంది

# వందేమాతరం పాట 150 ఏళ్ల చరిత్ర ప్రతి భారతీయుడికి గర్వకారణం.

## పార్లమెంట్ లో ఈ అవకాశం ఇచ్చిన పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు.

### పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉద్వేగ, సుధీర్ఘ ప్రసంగం. -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** భారత పార్లమెంట్ లో 150 ఏళ్ల సుధీర్గ చరిత్ర కలిగిన దేశ భక్తి గీతం వందేమాతరం గురించి ప్రసంగించేందుకు అవకాశం కల్పించిన నా తోటి పార్లమెంట్ సభ్యులకు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మా అభిమాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని అంటూ సోమవారం భారత పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సుధీర్గంగా, అద్భుతంగా ప్రసంగించారు. లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ దేశాన్ని మతం పరంగా విభజించండి. అక్షయ, అంటే ఎప్పటికీ తగ్గించలేనిది అని అర్థం, ఈ పాట, వందే మాతరం, అక్షయ నవమి శుభదినాన రాయబడిందని. అప్పటి నుండి, ఇది మన దేశానికి శాశ్వత గీతంగా మారిందని, ఈ దేశ భక్తి గీతం ప్రతి భారతీయుడి ధైర్యం, ఆశను సూచించే పాట అని, భారతదేశ సామూహిక స్పృహ యొక్క లెక్కలేనన్ని జ్ఞాపకాలను సూచించే పాట అని,గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ 1896 లో కాంగ్రెస్ సమావేశంలో ఈ పాటను పాడారని, అప్పటి నుండి ఇది ప్రవేశించిందని, అప్పుడు వేలమంది ప్రజలు వందేమాతరం నినాదాలతో బెంగాల్ విభజన సమయంలో మార్చ్ చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు. ఇది భారతదేశ రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించిన సమయమని, మన గౌరవనీయ ప్రధానమంత్రి ఈరోజు ప్రస్తావించినట్లుగా మనం ఎప్పటికీ మర్చిపోకూడదని, మంచి వ్యక్తులు, అలాంటి వారిలో ఒకరు మేడం వికాజీ, ఆమె విదేశాలలో వందేమాతరం ఉన్న త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని, సర్ మదన్ అసూయ, అతను పలికిన చివరి మాట భయం నుండి కాదు, కానీ అది గొప్ప భక్తితో కూడుకున్నదని, అదే వందేమాతరం అని, సావర్కర్ జీని కాలాపానికి పంపి, చావుకు తీసుకువచ్చారనీ. ఆరంభం నుండి అతను పలికిన ఏకైక పదం వందేమాతరమని, ఆంధ్రప్రదేశ్ లోని ఒక చిన్న గ్రామం పెద్దకారాయపల్లి. ఇది స్వరాజ్ లో పాల్గొన్న మొదటి గ్రామమని, దేశంలో సామ్రాజ్యాలను కదిలించిందనీ, ఈ వందేమాతరం పాట స్వాతంత్ర్య ఉద్యమాన్ని మాత్రమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమానికి రూపురేఖలు దిద్దిందన్నారు. ఆధ్యాత్మిక మేల్కొలుపును రాజకీయాలను కూడా కలిపిందనీ. నేను అతని మాటల్లో ఒక మాటని జార్జ్ కోల్ బ్రూక్ కు గ్లాడ్స్ మెమోయర్ వాల్యూమ్ 1లో




ఉదహరించాలనుకుంటున్నారు. అదేమిటంటే త్వరలో సాధువులు, సన్యాసుల వల్ల, స్వేచ్ఛగా తిరిగే ఫకీర్ల వల్ల వినాశనం జరగబోతుందనీ, ఏ వ్యక్తులు సామ్రాజ్యాలను, ప్రావిన్స్ లను ఏటా ఆక్రమిస్తున్నారో, అతను ఉపయోగించిన పదాన్ని చూడండని, మన సాధువులు సామ్రాజ్యాలను పీడిస్తున్నారు అని వాదారనీ, త్వరలోనే ఇది మర్చిపోబడిందనీ, మన సాధువులను దోపిడీదారులు, దొంగలతో పోల్చారనీ,కానీ ఆనందమఠ్ పుట్టిన కొద్దిసేపటికే ఇది మళ్ళీ గుర్తుకు వచ్చిందనీ. మనం మాట్లాడుకుంటున్నామన్నారు. అది ఉయ్యాలవాడ, నరసింహ రెడ్డి వార్ కోయలకుంట్లకి చెందిన వారు, అది నా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలో ఉందనీ, నా తల్లి కోవేలకుంట్లలో జన్మించిందని, నా తాత, ముత్తాత ఈ కోవేలకుంట్లకి ఎన్నికైన ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని పార్లమెంట్ లో చెప్పడానికి నేను గర్విస్తున్నాననీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నా పూర్వీకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారనీ, అతని పేరు చరిత్ర పాఠ్య పుస్తకం నుండి తొలగించబడిందనీ, పింగళి వెంకయ్య,మా ఆంధ్రప్రదేశ్ కుమారుడు, జాతీయ జెండాను రూపొందించాడు. చరిత్ర నుండి ప్రధాన సహకారుల్లో ఒకటి తొలగించబడిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటన తర్వాత మాత్రమే ఇది జరిగిందనీ, ఎలా ఉంది? ఇక్కడ ప్రజలందరినీ మళ్ళీ గుర్తు చేసుకున్నారన్నారు. ఇప్పుడు మనం మన యువకులను చూస్తున్నాము, వారి రక్త ప్రవాహంలో దేశభక్తి నిండి ఉందనీ, వికాసిత్ భారత్ వైపు నడుస్తున్నారనీ, . ఇది మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన డీమెకలైజేషన్. మేము మతం, కులం, జాతి, లింగంతో సంబంధం లేకుండా ఈ వందేమాతరంని ఎంతో గర్వంగా, ఉత్సాహంగా పాడుతాము. మీరు మాతృభూమికి నమస్కరిస్తారని అన్నారు. నాకు ఎందుకు తెలియదు, కాని దేశం నుండి కొందరు, ఇక్కడ కూర్చున్న కొంత మంది నాయకులు మాతృభూమికి నమస్కరించలేరు. బహుశా వారి విదేశీ %ఙచీూ% వారికి ప్రతిఘటిస్తోందనీ, ఈ రోజు సమావేశానికి రాకుండా, అంత ముఖ్యమైన చర్చలో పాల్గొనకుండా వారిని నిరోధిస్తుందనీ, వందేమాతరం. వందేమాతరం పాట మన తోటల గురించి, మన నదుల గురించి ప్రస్తావిస్తుందనీ, ఇది రాజులు, తిరుగుబాటుదారుల గురించి మాత్రమే కాకుండా రైతుల గురించి, అప్పుడు మన దేశంలోని పిల్లల గురించి బోధిస్తుందన్నారు. అది యుద్ధ నినాదం అని అర్థం చేసుకోండి, దేశభక్తి దేశభక్తి రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించిందనీ, నాకు ఎందుకు తెలియదు, దుర్గా మాత మాతృభూమి అని చెప్పుకునే రాష్ట్రం, ప్రతిరోజు దుర్గా పూజ నిర్వహించే రాష్ట్రం, వారు వందేమాతరం నుండి దుర్గా, వాణి కమల వంటి గొప్ప దైవిక పదాలను తొలగించడంపై కాంగ్రెస్ ఎప్పుడూ ప్రశ్నించలేదన్నారు. 1937లో ఎవరు చేశారో అందరికీ తెలుసు. వందేమాతరంపై అభ్యంతరం తెలిపిన నెహ్రూజీ క్యాబినెట్‌కు చెందిన నాయకుల జాబితా మనందరి దగ్గర ఉంది. జాతీయ గీతం వందేమాతరం జాతీయ గీతంతో సమానంగా గౌరవించబడాలి. మన దేశంలోని ప్రతి హిందూ, ముస్లిం ఈ ప్రకటనను అభినందించారనీ, వారిని అభినందిస్తున్నాననీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. వందేమాతరం 150 సంవత్సరాలు జరుపుకుంటున్నందుకు మా భారత ప్రధానమంత్రికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాననీ, ఈ 150 సంవత్సరాలు కేవలం ఈ ప్రయాణం మన దేశాన్ని ప్రతిబింబిస్తుందనీ. ఈ 150 సంవత్సరాల ప్రయాణం మన పూర్వీకుల ధైర్యాన్ని ప్రతిబింబిస్తుందనీ. ఇది మన గ్రామస్థుల త్యాగాన్ని, మన దేశంలోని లక్షలాది మంది స్వరాలను ప్రతిబింబిస్తుందనీ. ఇది కేవలం దేశభక్తి ఎక్కడ దేశభక్తి రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించింది? దుర్గా మా మాతృభూమి అని చెప్పుకునే రాష్ట్రం ప్రతిరోజు దుర్గా పూజ చేసే రాష్ట్రం, దుర్గా వాణి కమల వంటి గొప్ప దైవిక పదాలను వందేమాతరం నుండి తొలగించడానికి కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించలేదో నాకు తెలియదన్నారు. 1937లో ఎవరు చేశారో అందరికీ తెలుసు. వందేమాతరంపై అభ్యంతరం వ్యక్తం చేసిన నెహ్రూజీ మంత్రి వర్గానికి చెందిన నాయకుల జాబితా మనందరి దగ్గర ఉంది. సార్, మన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీ, అతను..ఆయన మాట్లాడుతూ, ఈ పాటను మతపరమైన పాటగా చూడవద్దు, కాని ఇది మన దేశంలోని ప్రతి హిందువు మరియు ముస్లిం గర్వంగా పాడే ఒక స్ఫూర్తిదాయకమైన పాటగా చూడండి అని అన్నారనీ గుర్తు చేశారు.. మా ఏఆర్ రెహమాన్ సంగీత విద్వాంసుడు తన మాతృభూమికి వందనం ఆల్బమ్‌లో ఈ వందే మాతరాన్ని పాడి మొత్తం దేశంలో ప్రకంపనలు సృష్టించాడనీ. ఈ వందేమాతరం పాడి దేశమంతటా అలజడి సృష్టించారనీ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జాతీయ గీతం వందేమాతరం జాతీయ గీతంతో సమానంగా గౌరవించబడాలని పేర్కొన్నారనీ, మన దేశంలోని ప్రతి హిందువు మముస్లిం ఈ ప్రకటనను అభినందించారనీ, ప్రధానికి నేను కృతజ్ఞుడను అనీ, మన గ్రామాలు మన దేశంలోని లక్షలాది మంది ప్రజల గొంతుక కూడా. ఇది కేవలం సంగీత స్వరం లేదా సాహిత్యం కాదనీ, ఇది ప్రతి భారతీయుని ఆత్మను దేశభక్తితో నింపే శక్తి అనీ, ఈ ప్రసంగం కాగితం ముక్క నుండి కాదు, నా హృదయం నుండి వచ్చిందనీ నేను ఇక్కడ చెప్పడానికి గర్విస్తున్నాననీ, నేను నా తల్లిదండ్రుల తల్లి భూమికి ఓటు వేస్తాననీ, దేశానికి, నా దేశ పార్లమెంటులో ఈ పార్లమెంటులో నిలబడి నేను వందేమాతరం, భారత్ మాతా కి జై అని చెబుతాననీ. నా ప్రసంగానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు అనీ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తన ప్రసంగాన్ని ముగించారు.

## రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప ప్రమాణ స్వీకారం



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):** సామాన్య కార్యకర్త నుండి తెలుగుదేశం పార్టీలో అంచలంచలుగా ఎదిగి ఈ దినమున గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బివి. జయనాగేశ్వరరెడ్డి ఆశీస్సులతో విజయవాడ రాష్ట్ర బీసీ. భవన్ నందు రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మిత్రలు,సోదరసమానుబావుడు తెలుగుదేశం పార్టీ చేనేత నాయకులు కామర్తి మిన్నప్ప కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాజి మార్గం ద్వారా కేసుల పరిష్కారం



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 8,(రిపబ్లిక్ న్యూస్)** ప్రజలు సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ ను సంప్రదించాలని, రాజి మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని పి. హేమ, సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-చైర్మన్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, యెమ్మిగనూరు వారు సోమవారం ప్రకటనలో తెలియచేశారు.ప్రజలు తమ కేసులను కానీ, పోలీస్ వారు, న్యాయవాదులు వేసిన వ్యాజ్యాలు ఎమ్మిగనూరు కోర్టుకు సంబంధించిన కేసులకు సంబంధించిన పార్టీలు 13-12-2025న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకోవచ్చని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. 13-12-2025న జరగనున్న కేసుల పరిష్కారంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే న్యాయవాదులు, పార్టీలు మరియు పోలీసు అధికారులు ఎమ్మిగనూరు కోర్టు దృష్టికి తీసుకుని రాగా, చైర్మన్, మండల న్యాయ సేవాధికర సంస్థ, యెమ్మిగనూరు అధికారి వారు, వారిపై తక్షణ చర్య తీసుకోవడం జరుగుతుంది ఆదేశించారు .

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### -మద్దతు తెలిపిన వైసిపీ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 8,=రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి కి రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ప్రధాన డిమాండ్స్ ను యూనియన్ సభ్యులు వివరించారు. అందులో ఐక్యవేదిక ప్రతినిధులు తమ సమస్యలు, డిమాండ్లు అన్యాయంగా నిలిచిపోయిన వేతన సవరణలు, గ్రాట్యుటీ, రిటైర్మెంట్, భీమా, ఉద్యోగ భద్రత వంటి అత్యవసర అంశాలను వివరించారు వీటిని శ్రద్ధగా విన్న రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయం కోసం మా గళం ఆగదు. పోరాటం ఆగదు. ఉద్యోగుల హక్కులు వారి భవిష్యత్తు వారి కుటుంబాల భద్రత కు వైస్సార్సీపీ పార్టీ అండగా ఉంటుంది అని ప్రకటించారు. న్యాయం జరిగే వరకూ ఉద్యోగులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ కూడా హర్షం వ్యక్తం చేశారుకార్యక్రమంలో పాల్గొన్న నేతలు కార్యకర్తలుబుట్టా రంగయ్య మాజీ మునిసిపల్ చైర్మన్షబ్బీర్ మాజీ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్జిల్లా అధికార ప్రతినిధి సునీల్ జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తిషాబుద్దీన్, ప్రభాకర్, దొరబాబు, గిడ్డాయ్యఅగ్రహారం రాము, రాళ్లదొడ్డి చాంద్ బాషా, నూర్ బాషావైఎస్సార్సీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

**చిప్పగిరి, నవంబర్, 8,( పబ్లిక్ న్యూస్)** వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి సమావేశంలో తెలిపారు, చిప్పగిరి ఏ ఐ టి యు సి తాలూకా కార్యదర్శి వి.రంగన్న అధ్యక్షతన తో సోమవారం సమావేశం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజా సాహెబ్



,పాల్గొన్నారు, గిడ్డయ్య మాట్లాడుతూ పత్తి పంటను క్వింటాలుకు 12 వేల రూపాయలు ప్రభుత్వం కొనుగోలు చేయాలని అధిక వర్షాలు కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 10 న ఆస్పరి చౌరస్తా కూడలి నందు రోడ్డు దిగ్బంధనం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కే రామకృష్ణ పాల్గొంటారని కావున ప్రతి రైతు సోదరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి రామాంజనేయులు ,రాముడు ,సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుంది.

### ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 8 రిపబ్లిక్ న్యూస్.**





చిట్వేలి మండలం తిమ్మయ్యగారిపల్లి పంచాయితీ మారటపల్లి గ్రామానికి చెందిన చేతిపట్టు పూజల శ్రీనివాసులు కుముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు31,843 రూపాయలు అయన స్వగృహం నందు రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవశ్రీధర్ పంపిణి చేశారు,
మండల కేంద్రం చిట్వేలి కి చెందిన షేక్ మౌలాన కు 66,211రూపాయలు,చిట్వేలి న్యూ బస్ స్టాండ్ కు చెందిన ఏటమాపురం శంకరయ్య 23000 రూపాయలుసింగనమాలవీధికి చెందిన పగడాలా దానమ్మకు 40,541రూపాయలు,మైలపల్లిపంచాయితీ గొల్లపల్లి గ్రామానికి చెందిన కోమిరెడ్డి ఇందిరమ్మకు 25,166రూపాయలు, చెర్లోపల్లిగ్రామానికి చెందినపోతినేనిరంగమ్మకు 20,524రూపాయలు,అదే గ్రామానికి చెందినకనిశెట్టి చిన్నయ్య 90096రూపాయలు,రాజుకుంట పంచాయతీ అనుంపల్లి గ్రామానికి చెందిన
మల్లికా వెంకటేష్ కు 19883రూపాయలు, తిమ్మాయపాలెం పంచాయతీగట్టుమీదపల్లి గ్రామానికి చెందిన కొండేటి ఈశ్వరయ్య కు93, 050రూపాయలు,చిట్వేలి మండలం నాగిరిపాడు పంచాయతీ కుమ్మరపల్లి గ్రామానికి చెందిన కట్టాసుమిత్ర కు 39,205రూపాయలు, అదే పంచాయితివెంకటరాచపల్లి కి చెందిన గోగలసిద్దేశ్వరమ్మకు 37,205రూపాయలు,చిట్వేలి మండలంనేతివారిపల్లి గ్రామానికి చెందిన గుండుబోయిన యశోదమ్మకు 20,000రూపాయలు,అదెగ్రామానికి చెందినశనగరపు వెంకటసుబ్బయ్య 70,000రూపాయలు,సిద్ధారెడ్డి పల్లి గ్రామానికి చెందిన నూకరెడ్డివెంకట శివారెడ్డి 55,000రూపాయలు,నాగవరంపంచాయతీ తిరుమలశెట్టిపల్లి గ్రామానికి చెందిన దాడిశెట్టి వెంకటమ్మకు 30, 000రూపాయలు, నాగవరంవడ్డిపల్లి గ్రామానికి చెందిన తురక కళ్యాణ్ కు80,689రూపాయలు,కె వి ఆర్ ఆర్ పురంగ్రామానికి చెందిన రెడ్డిపక్క నరేంద్రబాబు కు 20,000రూపాయలు, చిట్వేలి గ్రామానికి చెందిన రాటపల్లి సుకన్యకు 20,000రూపాయల చెక్కులను ఆయాగ్రామాలకువెల్లి వారి స్వగృహలకు వెల్లి ఆయాలబ్ధి దారులకు శాసనసభ్యులు అరవ శ్రీధర్ తో పాటు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మొమొక్క రూపానంద రెడ్డి తనయుడు ముక్క రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం అరవ శ్రీధర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ సహాయాన్ని ప్రతి లబ్ధిదారునికి అద్దేల కృషి చేస్తామన్నారు
ప్రజల అత్యవసర సమయంలో వెంటనే స్పందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది కుటుంబాలు ఆదుకుంటున్నాం.



అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం చేరేలా కృషి చేస్తున్నాము అని పేర్కొన్నారు.ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ
సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల కష్టకాలంలో నిజమైన ఆదారంగ నిలుస్తుందని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం నేరుగా చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు %చీణూ% కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో బాల చైతన్య స్ఫూర్తి 14వ వార్షికోత్సవ
# ఆటల పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభం







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలో బాల చైతన్య స్ఫూర్తి 14వ వార్షికోత్సవ ఆటల పోటీలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని GVJ ZPHS హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ క్రీడా మహోత్సవాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చిన్నబాబు ఘనంగా ప్రారంభించారు.
కార్యక్రమం ఆరంభంలో వందేమాతరం ఆలపించగా, అనంతరం ప్రముఖుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. తదుపరి జాతీయ పతాకం, బాలచైతన్య స్ఫూర్తి పతాకాలు ఎగురవేసి, విద్యార్థుల మార్చ్‌పాస్ట్‌కు పాల్గొన్న పెద్దలు వందనం స్వీకరించారు. PET లకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన టీషర్టును ఈ సందర్భంగా అతిథులు అందజేశారు. తరువాత వివిధ క్రీడామైదానాలను ప్రముఖుల చేతులు మీదుగా ప్రారంభించారు. వాలీబాల్ కోర్టును ఎమ్మెల్యే రాజగోపాల్, కబడ్డీ కోర్టును మాజీ చైర్మన్ సుబ్బారావు, కోకో కోర్టులను సీఐ వెంకటేశ్వర్లు, DYEO శ్యామ్ సుందర్, రెండో కబడ్డీ కోర్టును ఎలమంచిలి రాఘవ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. "క్రీడలు పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి" ు ఎమ్మెల్యే
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ%ా %"బాలచైతన్య స్ఫూర్తి పోటీల ద్వారా పిల్లల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం. 2009 నుండి ప్రజల ఆశీర్వాదాలతో ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహించగలిగాం" అని తెలిపారు. రాష్ట్రంలో విద్య :క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నా రన్నారు. పాఠశాలల ఆధునీకరణ, విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి రావడానికి ప్రభుత్వం బలమైన వేదికలను అందిస్తోందని పేర్కొన్నారు. "జగ్గయ్యపేట నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు ఎదగాలన్నదే మా లక్ష్యం. పిల్లలకు మరిన్ని అవకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నాం" అని ఎమ్మెల్యే చెప్పారు.
కార్యక్రమంలో పాల్గొన్నవారు :
శ్యామ్ సుందర్, సీఐ పి. వెంకటేశ్వర్లు, ఎల్. చిట్టిబాబు, శ్రీనివాసరావు, మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, ఎలమంచిలి రాఘవ, గంటేల చక్రవర్తి, కానూరి కిషోర్, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, సూర్యదేవరరాంప్రసాద్, %ూం% నాగేశ్వరరావు, కె. హేమ మాధవి, గుత్తా సురేష్, కాకులపాటి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో భారీ
# మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

**- 15 బైకులు స్వాధీనం**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 20 రోజులుగా వరుసగా మోటార్ సైకిళ్ల దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్న సమయంలో, సోమవారం (08-12-2025) న నందిగామ ఎస్సై-2 మోహన్ రావు, ఎస్సై-1 సూర్యవంశి ఆధ్వర్యం లోని పోలీసులు కీలక ఆపరేషన్ చేపట్టారు.






వాహన తనిఖీ సమయంలో పట్టుబడ్డారు నందిగామ శివారు --జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో, హైదరాబాద్ వైపు నుండి విజయవాడ దిశగా వస్తున్న వ్యక్తులు పోలీసులను చూసి పారిపోడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వెంబడించి వారిని అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం జరిగిన విచారణలో, వీరు విలాసవంతమైన రాయల్ ఎన్ఫీల్డ్ 350 యమహా MT-15, యమహా -15, బజాజ్ డొమినర్ 400 వంటి బైకులను దొంగతనం చేసి, వాటిని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బును జల్సాలకు ఉపయోగిస్తున్నట్లు వెల్లడైంది.

## ఈనెల 14న కర్నూలులో జరిగే ఓబిసి మహాసభలను జయప్రదం చేయాలని
# కరపత్రాలు విడుదల చేసిన ప్రజాసంఘాల నాయకులు.

**పాములపాడు డిసెంబర్ 8 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో ఈనెల 14న కర్నూలులోనీ, జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో జరిగే ఓబిసి మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న, బాంసేఫ్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల.హరిప్రసాద్, రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఈ.శివన్న గౌడ్, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, బానకచర్ల ఉపసర్పంచ్ నరసింహులు గౌడ్, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, బుద్దిస్ట్ సొసైటీ బోధి శేషగిరి, అంబేద్కర్ యూత్ %ు% సమాజ సేవకుడు కలబండి.నాగరాజు, సోషల్ మీడియా ప్రతినిధి దక్కా.శ్రీకాంత్, ప్రజా సంఘాల నాయకులు దేవభక్తుడు, మేకల.భాస్కర్, బీసీ సంఘాల నాయకులు కలిసి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈనెల 14న , ఉదయం 10 గంటలకు కర్నూలులోని, జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగే సమావేశానికి న్యూఢిల్లీ నుండి బామ్సేఫ్ సంస్థ జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రం, రాష్ట్రీయ పిచడా వర్గ్ మోర్చా జాతీయ అధ్యక్షుడు చౌదరి వికాస్ పటేల్ లు మరియు



ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని ప్రజా సంఘాల డాక్టర్లు, సామాజికవేత్తలు, విశ్లేషకులు, మేధావులు హాజరవుతున్నారని అన్నారు. ఈ ఓబిసి మహాసభలలో రాజ్యాంగం అమలుకై 75 సంవత్సరాలు గడిచిన ఓబీసీల కోసం రాయబడిన 340 ఆర్టికల్ ఎందుకు అమలు కాలేదనీ, ఓబిసి కుల ఆధారిత జనగణలోనే 52 నుండి 60% వరకు ఉన్న ఓబీసీల అభివృద్ధి దాగి ఉందా, 52 నుండి 60% ఉన్న ఓబీసీలకు తిరుమలేయర్ నిబంధనలతో 27% రిజర్వేషన్లు అమలు చేస్తూ 3.5% ఉన్నవాళ్లు ఆర్థికంగా వెనకబడ్డ వాళ్లని చెబుతూ 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధం, ఈవీఎం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారా ఎన్నికలు జరగా ఉన్నంతకాలం మూల నివాసి బహుజన ప్రజల సమస్యలు తీరవు, ఎస్సీ ఎస్టీ ఓబీసీలు ఏర్పాటు చేసుకున్న ప్రాంతీయ పార్టీలు వాటి ప్రభావాన్ని తిరిగి పొందలేవా, బామ్సేఫ్ మరియు నేషనల్ ఓబీసీ మోర్చా వంటి జాతీయ స్థాయి సంస్థలు చేస్తున్న సంఘటిత శక్తితోనే మన మహా పురుషులు కోరుకున్న సామాజిక పరివర్తన స్వేచ్ఛ సమానత్వం సోదరుభావంతో కూడిన సమాజం సాధ్యం అనే అంశాలపై లోతైన విశ్లేషణ మరియు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కాబట్టి కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా ఓబిసి(బిసి) లు ప్రతి ఒక్కరూ తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ ఓబిసి మహాసభలో మీరు కొన్ని కోట్లు ఇచ్చినా కూడా తెలుసుకోలేని చరిత్ర నిజాలు, బీసీలు ఏ విధంగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కుతున్నారో మీరు తెలుసుకోవచ్చును. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం, నందికొట్కూరు నియోజవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ఆపదలో అండగా ప్రభుత్వం

**- లబ్ధిదారులకు 26.76 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. సోమవారం కాకాని నగర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ. 26,76,793 విలువైన చెక్కులను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ, సహాయం అందించే విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలసమస్యలను గుర్తించి, తక్షణ సాయంతో ముందుకు వస్తున్న ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఆమె అన్నారు.

# 12న కర్నూల్ లో జరిగే సభను విజయవంతం చేద్దాం

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):**
అటల్ మోడి సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణం హెచ్బిఎస్ కాలనీలోని బిజెపి అసెంబ్లీ కార్యలయంలో బిజెపి ముఖ్య నాయకులకు, ఎమ్మిగనూరు అసెంబ్లీకి సంబందించిన అన్ని మండలాల అద్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో సమావేశం ఏర్పాటుచేసిన రజక రాష్ట్ర పెడరేషన్ చైర్మన్ శ్రీమతి సావిత్రిఈ సందర్భంగా ఆమె మట్లాడుచూ 12 వ తారికున కర్నూలు లో జరిగే కార్యక్రమానికి ఎమ్మిగనూరు అసెంబ్లీ నుండి పెద్దసంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. ఎమ్మిగనూరు అసెంబ్లీలో బిజెపి కార్యకర్తలకు చాలా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి మాకు ఒక కన్వినర్ మరియు కోకన్వీనర్ పదవులకోసం అధిష్టానానికి సిఫారసు చెయ్యమని కొంతమంది కార్యకర్తలు కొరగా ప్రస్తుతం



కన్వినర్ మరియు కోకన్వీనర్ పదవులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేవని గతంలోనే ఈ పదవులను బిజెపి అదిష్టానం రద్దుచేసిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి దయాసాగర్, బిజెపి నేత గురురాజ్ దేశాయ్, బిజెపి సినియర్ నాయకులు వెంకట శర్మ, నందవరం మండలాద్యక్షులు రాజశేఖర్ స్వామి, మాజీ కౌన్సిలర్ శిల్పీ బాస్కర్, బిజెపి నాయకురాలు మాదవి లత , ఎల్ ఎల్ సి కలువ చైర్మన్ రామన్నగౌడు, బిజెపి జిల్లా మాజి ఉపాధ్యక్షుడు బి ఎల్



నారాయణ,కురువ బడే సాబ్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి, గాజుల సురేంద్ర 29 వార్డు ఇంచార్జీ, సినియర్ బిజెపి నాయకులు మెకానిక్ శ్రీను, కాసిం నాయుడు 6వ వార్డు ఇంచార్జ్, మజార లోకేష్ మాజీ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు,ఎస్ సి కాలనీ బిజెపి నాయకులు కె శివ, డానియల్, మైనారిటి నాయకులు అబ్దుల్, గని, మరియు బిజెపి సోషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# నందిగామలో ఏఎస్ఆర్ ప్రసాద్‌కు ఘన నివాళులు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ**
**డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ టౌన్ నందిగామ ప్రాంతంలో బిజెపి విస్తరణకు పునాది వేసిన సీనియర్ నేత, ఏకత్వతా-మానవతావాద సిద్ధాంత ప్రచారకర్త, బిజెపి పత్రిక జనసందేశ్ మాజీ ఎడిటర్ అన్నప్రగడ శివరామకృష్ణ ప్రసాద్ (ఏఎస్ఆర్ ప్రసాద్) కు బిజెపి నాయకులు ఘన నివాళులర్పించారు. నందిగామ పట్టణ కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ మాట్లాడుతూ, "నందిగామలో బిజెపి బలంగా నిలబడటానికి కారణం ఏఎస్ఆర్ ప్రసాద్ త్యాగం, అంకితభావమే" అని పేర్కొన్నారు. సీనియర్ నాయకుడు సైదామాట్లాడుతూ, "మేం పార్టీ పనుల్లోకి రావడానికి ప్రేరణ ఏఎస్ఆర్ ప్రసాద్. ఆయన చూపిన మార్గంలోనే మేమందరం నడిచాం" అని గుర్తుచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కటుకూరి సుందరరావు, జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహా రావు, పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మురుమూరు నరసింహారావు, మండల కన్వీనర్ కాల్వ మహేష్, ఒబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్రగోర్ల లక్ష్మణ్, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు కొత్త సాంబశివ రావు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, రావూరి రమేష్, రామాచారి, రమణ, యువ మోర్చా రాష్ట్ర నాయకులు గొటిక శివకృష్ణ రెడ్డి, మహిళా మోర్చా నేత రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బారులో సమస్యల పరిష్కారం.

## ముక్కా రూపానంద రెడ్డి.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 8 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం రాఘవ రాజాపురం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బారు కార్యక్రమంనిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం ఉమ్మడి జిల్లాల కార్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ప్రజాదర్బార్లో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు ప్రజలు సమస్యలను వినతి పత్రాల ద్వారా ఆయనకు అందజేయడం జరిగింది ప్రజా సమస్యలను సమీక్షించిన అనంతరం ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించి అక్కడికక్కడే



కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగింది అనంతరం సమస్యాత్మకమైన సమస్యలను సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాల ద్వారా వారి సమస్యలను పై అధికారులతో చర్చించి వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు ప్రజా సమస్యలను తెలుసుకొని నేరుగా వారి సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రజా దర్బారు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఈ ప్రజా



దర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు అపరిష్కృతముగా ఉన్న ప్రజా సమస్యలను పై అధికారులతో టెలిఫోన్ ద్వారా సంభాషించి ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారదర్శక పాలనకు ఇది సూచన అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఉపాధ్యక్షుడిగా కోగంటి బాబు
### టిడిపి అధిష్టానంపై నమ్మకం నెలకొల్పిన నాయకుడికి మరో కీలక బాధ్యత




**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల సంఘం ఉపాధ్యక్షులుగా కంచికచర్ల మార్కెట్ యార్డు చైర్మన్, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు ఎంపికయ్యారు. పార్టీ కోసం కష్టపడే వారు ఎప్పటికైనా గుర్తింపు పొందుతారన్న విషయానికి ఆయన ఎంపిక మరోసారి నిలువెత్తు నిదర్శనమైంది. పార్టీ కష్టకాలం లోనూ ముందుండి పోరాడి, కార్యకర్తలకు ధైర్యం చెప్పి, పార్టీ విజయావకాశాల కోసం అహర్నిశలు శ్రమించిన కోగంటి బాబుకు గుర్తింపుగా ఈ కీలక పదవిని పార్టీ అధిష్టానం అప్పగించింది. ఆయన నియామకంతో నందిగామ నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లలో కొత్త జోష్ నింపుకుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# ప్రజా ఫిర్యాదులపై తొందరితగిన విచారణ

## - బాధితులకు న్యాయం చేస్తాం: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

### పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ వేదికకు 119 ఫిర్యాదులు - ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారులకు తక్షణ ఆదేశాలు







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 8)**
జిల్లాలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై చట్టపరమైన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ వేదికకు మొత్తం 119 ఫిర్యాదులు అందాయి.

**ఎస్పీ దృష్టికి వచ్చిన ప్రధాన ఫిర్యాదులు**

**ఉద్యోగ మోసం**

సర్వ శిక్ష అభియాన్ కింద ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెబుతూ ?1 లక్ష తీసుకుని, నకిలీ ఆర్డర్ ఇచ్చి మోసం చేశాడని శ్రీరామనగర్‌కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు.

**వృద్ధ మహిళపై కుటుంబ విరోధం**

గూడూరుకు చెందిన అంజనమ్మను ఇద్దరు కుమారులు ఇంటి నుంచి గెంటివేశారని. ఆమెకు న్యాయం చేయాలని, వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి.

**ఎన్సీసీ కాంటీన్ ఉద్యోగ మోసం**

ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తానని 5 లక్షలు తీసుకుని కాశీం వలి మోసం చేశాడని భారతి ఫిర్యాదు.

**భూమి వివాదం**

వెంకాయపల్లె వద్ద ఉన్న 1 ఎకరా 40 సెంట్ల భూమిని కబ్జా చేశారని మిలటరీ కాలనీకి చెందిన చంద్రమ్మ ఫిర్యాదు.

**సాఫ్ట్వేర్ ఉద్యోగ మోసం**

11 లక్షలు తీసుకుని సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నకిలీ లెటర్ ఇచ్చి మోసం చేశాడని హైదరాబాద్‌కు చెందిన దీప ఫిర్యాదు.

**సోషల్ మీడియా అవమానకర వ్యాఖ్యలు**

పవన్ రెసిడెన్సీ ఓనర్స్ వాట్సాప్ గ్రూపులో తనను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జ్ఞానేశ్వర గుప్తా వినతి.

ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ "ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తాం. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చూసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

# ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి...

**పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 95 ఫిర్యాదులు**

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం**






**నంద్యాల క్రైం, డిసెంబర్ (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని**

1.కొలిమిగుండ్ల మండలం మదనంతాపురం గ్రామానికి చెందిన కొండారెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి మొదలగువారు వారి పొలమునకు రాస్తా ఉన్న నా పొలంలో వేసిన పంటను నాశనం చేస్తూ దౌర్జన్యంగా నా పొలంపై వెళ్తూ నాకు నష్టం కలగచేయుచున్నారు. నాకు న్యాయం చేయండని అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2.నంద్యాల పట్టణంలోని బైరమల్ వీధి నందు మా ఇంటిని షాప్ కొరకు లలిప్ అను వ్యక్తికి బాడుగకు ఇచ్చాము. కానీ బాడుగ ఇవ్వకుండా షాప్ ఖాళీ చేయకుండా మా పైన దాడి చేయుచున్నాడు. నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన సత్యనారాయణ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3.నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామం నందు అసాంఘిక కార్యకలాపాలు, గ్రామంలో అల్లర్లు సృష్టిస్తున్న వ్యక్తులకు అండగా ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన మధుశేఖర నాయుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4.సంజామల మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి అనే వ్యక్తి మాకు కిసాన్ సభలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా దుర్భాషలాడి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని నాకు న్యాయం చేయండని ఎం. లక్ష్మయ్య జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

# ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):**ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఐగాట్ కర్మయోగి యాప్ ముఖ్య భూమిక పోషిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ భవనంలో ప్రజా అర్జీల స్వీకరణ అనంతరం పలు శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అవసరమైన ప్రవర్తనా నియమాలు, సిసిఎ రూల్స్ వంటి కోర్సులు ఈ యాప్ ద్వారా వీడియో రూపంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీడియోలు చూసిన తర్వాత వచ్చే ప్రశ్నావళికి సమాధానాలు ఇస్తే ఉద్యోగి పేరుతో సర్టిఫికెట్ జారీ అవుతుందని చెప్పారు. ఈ అంశంపై రానున్న కలెక్టర్ల సమావేశంలో కూడా చర్చ జరగనున్నందున, జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ప్రయోజనం పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో ఐగాట్ కర్మయోగి యాప్‌లో ఉద్యోగుల పురోగతిని సిఎఫ్ఎంఎస్ ఐడీలకు అనుసంధానం చేయడంతో పాటు, వార్షిక ఇంక్రిమెంట్ల మంజూరుపై కూడా ఇది ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీ రాజ్ ఈఈ, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిఈఓ అత్యధిక కోర్సులు పూర్తి చేయడం ద్వారా మంచి ప్రదర్శన కనబర్చారని వారికి అభినందనలు తెలిపారు.

**కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు -పెండింగ్ నివారణకు సూచనలు**

కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ అప్డేట్ విషయంలో మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 3, పోలీసు శాఖకు 12, విద్యుత్ శాఖకు 3, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖకు 3 పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించిన కలెక్టర్, వీటిని అత్యవసరంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**శాఖలన్నీ కాగితరహిత కార్యాలయాల వైపు అడుగులు వేయాలి**

జిల్లా ప్రభుత్వ కార్యాలయాలన్నీ వందశాతం ఈ-ఆఫీస్ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు ఈ-ఆఫీస్ ద్వారానే పంపించాలని, ముఖ్యంగా రెవెన్యూ విభాగంలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు ఈ-ఆఫీస్‌ను సమర్థంగా వినియోగించడం ద్వారా కాగితరహిత కార్యాలయాలుగా రూపుదిద్దుకోవచ్చని పేర్కొన్నారు.

**ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్లు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలి**

జిల్లాలో ఇప్పటి వరకు సర్వే శాఖ ద్వారా లక్షకు పైగా, కలెక్టరేట్ ద్వారా 55 వేల డాక్యుమెంట్లు ఏజెంట్ స్పేస్‌లో అప్లోడ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే ఇరిగేషన్, రిజిస్ట్రేషన్, దేవాదాయ, వాణిజ్య పన్నులు, కాలుష్య నియంత్రణ, విద్యా శాఖ, టౌన్ ప్లానింగ్, మైనారిటీ సంక్షేమం తదితర శాఖలు ఏ ఒక్క డాక్యుమెంట్ కూడా అప్లోడ్ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని పెండింగ్‌ను క్లియర్ చేయాలని ఆదేశించారు.

**అపార్ ఐడీ పురోగతిని వేగవంతం చేయాలి.**

అపార్ ఐడీల సక్రమ అభివృద్ధి అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మహానంది, పగిడ్యాల, బేతంచర్ల, జూపాడుబంగ్లా, శ్రీశైలం మండలాల్లో పురోగతి చాలా తక్కువగా ఉందని వెల్లడించారు. విద్యాశాఖ 95 శాతం, ఇంటర్మీడియట్ శాఖ 90 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు.

# రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలంటూ గ్రామస్తుల నిరసన.




**ఓబులవారిపల్లి**
**డిసెంబర్ 8 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం రైల్వే కోడూరు లోని అల్లూరు సీతారామరాజు విగ్రహం వద్ద సోమవారం గ్రామస్తులు నిరసన తెలియజేశారు ఈ గ్రామస్తులు ఓబులవారిపల్లె మండలం బొమ్మరం గ్రామానికి చెందినవారు వీరు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిరసన చేస్తూ రాయచోటి వద్దు రాజంపేట ముద్దు అంటూ నినాదాలు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించి అన్ని వసతుల్లో ఉన్న రాజంపేట ను జిల్లా కేంద్రముగా చేయాలని కోరారు రైల్వే కోడూరు నుంచి రాయచోటికి వెళ్లాలంటే రెండు బస్సులు మారాలని ఎంతో సమయం వృధా అవుతున్నదని సరైన సౌకర్యాలు రాయచోటిలో లేకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి లోనవుతున్నమని, జిల్లా కేంద్రం రాయచోట్ల జిల్లా కేంద్రం రాయచోటి లో రైల్వే సౌకర్యం లేదు అదే రాజంపేటలో రైల్వే సౌకర్యం నలుప్రాంతల ప్రజలకు సౌకర్యవంతంగా ఉందని కోడూరు నుంచి కడప రాజంపేట కోడూరు నుంచి రేణిగుంట తిరుపతి మద్రాసు వెళ్లడానికి రైల్వే బస్సు అన్ని సౌకర్యాలు ఉన్నాయని రాజకీయ నాయకులు అధికారులు స్పందించి రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - యువతకు అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా పిలుపు

ఏఐవైఎఫ్ అవగాహన పోస్టర్లను విడుదల చేసిన అదనపు ఎస్పీ : విద్యార్థుల్లో వ్యసనాల పెరుగుదలపై ఆందోళన




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 8)**
విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా పిలుపునిచ్చారు. "హలో యువత మేలుకో ం మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో" అనే నినాదంతో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ముద్రించిన వాల్ పోస్టర్లను సోమవారం పోలీస్ స్పందన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పట్టుబడుతున్న మత్తు పదార్థాల రవాణా కేసుల్లో అధిక శాతం యువకులే ఉన్నారని ఆయన తెలిపారు. చిన్న వయసులోనే డ్రగ్స్, గంజాయి, గుట్కా, మద్యం వంటివి సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా చదువు, ఉద్యోగాలు, భవిష్యత్తు ప్రమాదంలో పడుతాయని హెచ్చరించారు. యువకుల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల జరుగుతున్న నేరాలు, గంజాయి మాఫియాల పెరుగుతున్న అక్రమ రవాణాపై హుస్సేన్ పీరా ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబం-పాఠశాల-సమాజం కలిసి పనిచేస్తే డ్రగ్ రవాణా, వాడకాన్ని పూర్తిగా అరికట్టవచ్చని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విద్యార్థులు, యువకుల్లో మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రం నుంచి గ్రామాల వరకూ ప్రచారం, ర్యాలీలు, సెమినార్లు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డ్రగ్స్ వ్యసనం వ్యక్తి మాత్రమే కాకుండా కుటుంబం, సమాజాన్ని ప్రభావితం చేసే ప్రమాదకర వ్యాధి అని పేర్కొన్నారు. చదువు, క్రీడల వైపు దృష్టి సారించాలని యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీధర్, చాంద్ బాషా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు నాగరాజు, నాయకులు చంటి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# 2025,క్రీడల కర్ర పత్రిక ఆవిష్కరణ

## -డాక్టర్ యమ్ వి సుబ్రహ్మణ్యం




**పాణ్యం ప్రతినిధి, డిసెంబర్,08,(ప్రజా రిపబ్లిక్ న్యూస్),** స్థానిక మండలం సమీపంలోని శాంతిరం ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడల కరపత్రం 2025 ఆవిష్కరించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల12 మరియు 13వ తేదీలలో నిర్వహించే శాంతిరాం మహాసంగ్రామం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. ఈ క్రీడల్లో బాలుర విభాగం నందు క్రికెట్ వాలీబాల్ ఫుట్బాల్ మరియు బ్యాడ్మింటన్ బాలికల విభాగం నందు క్రికెట్ త్రోబాల్ టెన్నికాయిట్ బ్యాడ్మింటన్ మరియు 100 మీటర్ల పరుగు పందెం అలాగే షాట్ ఫుడ్ క్రీడాంశాల నందు వివిధ విభాగాల మధ్య పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసా పత్రము మెడల్స్ ట్రోఫీసు మరియు క్యాష్ ప్రైస్ ఇస్తున్నట్లు క్రీడల కరపత్రము ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్ కు వినతి పత్రం



**గుత్తి డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని 11వ వార్డు పై మాల వాడలో ముఖ్యంగా నీటి సమస్య తో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం వార్డు ప్రజలు మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియా కి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. 2006వ సంవత్సరంలో సత్యసాయి వాటర్ పైప్ లైన్ వేయడం జరిగింది కానీ అప్పటినుంచి ఇప్పటివరకు ఆ పైపులానికి నీటి సరఫరా చేయడం లేదు కావున పైపులైన్ పనులను పూర్తి చేసి నీటి సరఫరా చేయాలని, ట్యాంకర్లు కూడా పైకి రాకపోవడం వల్ల ప్రజలు నెల రోజులకు ఒకసారి నీళ్లు రావడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వార్డుకి నీటి సమస్య తీర్చాలని తెలిపారు. అంతేకాక పై మాల వీధిలో రోడ్లు,వీధిలైట్లు వంటి అనేక సమస్యలు కూడ ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున,చిన్న వెంకటేష్, పరమేశ్, బేల్దారి చంద్ర, చింతలయ్య, కే.రాజు, రంగా,నీలావతి,లక్ష్మి దేవి,లాలమ్మ, కమల వార్డ్ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా త్వరలో వార్డు సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు.

# వ్యక్తిగత హక్కులకు భంగం

## ఢిల్లీ హైకోర్టులో ఎన్టీఆర్ పిటిషన్

న్యూఢిల్లీ, **డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిగత హక్కులకు రక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కామర్స్ సైట్స్, సోషల్ మీడియా వేదికల్లో కంటెంట్.. ఎన్టీఆర్ వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించేలా ఉందని న్యాయవాది సాయి దీపక్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా కీలక ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ పిటిషన్‌ను ఐటీ నిబంధనలు -2021 కింద ఈ-కామర్స్ వేదికలు, సోషల్ మీడియా కంపెనీలు ఫిర్యాదుగా పరిగణించాలని పేర్కొన్నారు. మూడు రోజులలోపు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి విచారణను డిసెంబర్ 22కు వాయిదా వేశారు. గతంలో ప్రముఖ నటులు నాగార్జున, బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్, ఐశ్వర్యరాయ్ తదితరులు కూడా ఇదే విధమైన రక్షణను కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ ఫొటోలు, పేర్లు, వీడియోలను అనుమతి లేకుండా ఇతరులు వినియోగించరాదని కోర్టు ద్వారా ఆదేశాలు పొందారు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే తరహా రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించారు.

# కబడ్డీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసల జల్లు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబరు 08 రిపబ్లిక్ న్యూస్** కబడ్డీ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను ప్రశంసలతో ముంచెత్తారు. దశాబ్ద కాలం తర్వాత క్రీడా ప్రభంజనం సృష్టించిన విద్యార్థులను అందరూ అభినందించారు. మండలంలోని పంచాయతీ కేంద్రం చాలా ఉన్నత పాఠశాలకు చెందిన అర్చన అనిల్ కుమార్ లను కబడ్డీ పోటీలలో ప్రతిభను కనబరిచారు. ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ నందు చారాల ఉన్నత పాఠశాల నుంచి కబడ్డీలో అండర్ 17 బాలికల విభాగంలో అర్చన జిల్లా జట్టుకు ఎంపికై కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని చిత్తూరు జిల్లా జట్టు ప్రథమ స్థానం నిలవడంలో తన వంతు పాత్ర పోషించిందని ప్రధాన ఉపాధ్యాయురాలు రేణుక తెలిపారు అదేవిధంగా 14 బాలుర విభాగంలో అనిల్ కుమార్ జట్టు తరఫున విజయం సాధించినట్లు వివరించారు. దశాబ్ద కాలం తర్వాత చారాల ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులు లేరని మరల చాలా కాలం తర్వాత చేరాలకు క్రీడల్లో పూర్వ వైభవం తీసుకొచ్చిన విద్యార్థులను ప్రశంసించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్ర బాబు, ఉపాధ్యాయులు గ్రామస్తులతో సహా పలువురు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహదేవయ్య, సుబ్రహ్మణ్యం, మార్ కొండయ్య, ప్రతిమ వరలక్ష్మి ,వీణ ,శ్రీదేవి ,రత్నమ్,హయేషా, స్థానికులు పాల్గొన్నారు.

# ఇంప్రాపర్ రెడ్రెస్సల్ శాతం ఇంకా తగ్గించాలి

## పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లోకి వీధి కుక్కలు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

### -అధికారులకు కలెక్టర్ డా.ఏ.సిరిఆదేశాలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 8)**
జిల్లాలో పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) పనితీరు సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన నివేదికలో నవంబర్ నెలలో ఇంప్రాపర్ రెడ్రెస్సల్ శాతం గణనీయంగా తగ్గిందని, డిసెంబర్‌లో ఈ శాతాన్ని మరింతగా తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి అధికారులకు ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ పలు అంశాలపై పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఆదోని, వెల్దుర్తి, ఎమ్మిగనూరు తహసిల్దార్లు నవంబర్ నెలలో ఇంప్రాపర్ రెడ్రెస్సల్ శాతం గణనీయంగా తగ్గించారని అభినందిస్తూ, అన్ని శాఖల అధికారులు అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుల ఆడిట్‌లో 20 శాతం పెండింగ్ ఉన్నందున వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.
వీధి కుక్కల సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిధుల్లోకి కుక్కలు చొరబడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కాంపౌండ్ వాల్ లేని చోట నేచురల్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహాల్లోని చెత్తను బయట పడేయకుండా మున్సిపాల్టీకి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే యాంటీ రాబీస్ వాక్సినేషన్‌ను అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుక్కలను స్టెరిలైజేషన్ చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ ప్రక్రియను 15 రోజుల్లోపే పూర్తి చేయాలని తెలిపారు.
ఓటర్ల మ్యాపింగ్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి వెనుకబడిన కర్నూలు, పాణ్యం, ఆదోని నియోజకవర్గాల్లో పురోగతి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. బిఎల్ఓలకు మరో ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించాల్సిందిగా డిఆర్ఓకు ఆదేశాలు జారీ చేశారు.
ఈపిటిఎస్ ఆన్లైన్ పోర్టల్‌లో డాక్యుమెంట్ల అప్లోడ్ విషయంలో కూడా శాఖలు వేగంగా పురోగతి సాధించాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు డేటా అప్లోడ్ పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.ఓ. సి. వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, డిపిఓ భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# కాపు, బీసీ భవనాల నిర్మాణానికి మంత్రి టి.జి. భరత్ పునః ప్రారంభం

## సొంత నిధులతో ఎనిమిది నెలల్లో పనులు పూర్తి - కర్నూలు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభం









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 8)**
కాపు, బీసీ కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను సొంత నిధులతో పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. సోమవారం ఉదయం కర్నూలు బి-కాంప్‌లో ఈ రెండు భవనాల పునర్నిర్మాణ కార్యాలకు సంబంధించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన కాపు, బీసీ భవనాల నిర్మాణాలు 2019 తర్వాత ఆగిపోవడంతో కమ్యూనిటీల మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో ఈ భవనాలను పూర్తి చేస్తామని ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకుంటున్నట్లు తెలిపారు.

**మంత్రి భరత్ వెల్లడించిన వివరాలు:**
కాపు భవనం నిర్మాణానికి ?1.50 కోట్లు,
బీసీ భవనానికి ?2 కోట్లు

టీజీవీ సంస్థల ద్వారా కేటాయించారని, కాంట్రాక్టర్ ప్రభాకర్ నాణ్యతతో ఎనిమిది నెలల్లో పనులు పూర్తి చేస్తారని చెప్పారు. పార్కింగ్ వంటి సౌకర్యాలతో భవనాలు రూపుదిద్దుకుంటాయని పేర్కొన్నారు.
అభివృద్ధి అంశాలను వివరించిన మంత్రి భరత్, ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్‌కు ఇప్పటివరకు ?10,000 కోట్ల పెట్టుబడులు, త్వరలో ?7,000 కోట్లతో అగస్త్య కంపెనీ, అలాగే ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రిలయన్స్ ద్వారా ఏర్పాటు కానుందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులతో నిరంతరం చర్చలు జరుపుతున్నామన్నారు.
కాపు భవనం పూర్తయిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల్లోనే ప్రారంభోత్సవం జరుపుతామని తెలిపారు. స్థిరమైన ప్రభుత్వాలతోనే అభివృద్ధి సాధ్యమని, కర్నూలు నగరంలో రోడ్డు అభివృద్ధి, రోడ్డు వెడల్పు వంటి చర్యలతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు.
కాపు భవనం పూజా కార్యక్రమంలో నారాయణరెడ్డి, డా. కుల్లాయప్ప, పత్తి ఓబులయ్య, లక్ష్మన్న, రవి, రామకృష్ణ, సోమశేఖర్, జనసేన జిల్లా అధ్యక్షుడు చింతామోహన్, ఆర్కిటెక్ట్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
బీసీ భవనం పూజా కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీధర్, నక్కమిట్టల శ్రీనివాసులు, రాంబాబు, రామకృష్ణ, బీసన్న మరియు ఇతర నాయకులతో పాటు బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హాజరయ్యారు.


# బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ.78.79 లక్షల ఆదాయం



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో అమ్మవారికి రూ. 78,79,574 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదు తో పాటు 31 గ్రాముల బంగారం, 770 గ్రాముల వెండి ,విదేశీ కరెన్సీని భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. అదేవిధంగా రణభేరి గంగమ్మ దేవస్థానం వద్ద గల హుండీ ద్వారా రూ. 51249 లో ఆదాయంగా సమకూరిందన్నారు. చిత్తూరు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, దేవస్థానం అర్చకులు, సేవా సిబ్బంది పాల్గొన్నారు.

# విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామికి సోమవారం పూజలు





**చౌడేపల్లి ప్రతినిధి**
**డిసెంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండ మరి అగ్రహారం మిట్ట వద్దగల శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే వేద పండితుల ఆధ్వర్యంలో అభిషేక ప్రియుడికి అభిషేకము విశేష అలంకరణ గావించారు. చుట్టు ప్రక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్మాణ కర్త మనోహర్ ఆధ్వర్యంలో స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. అయితే ఆలయం కు సరైన రోడ్డు మార్గం లేక భక్తులు ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# కబ్జా అన్నవాళ్లు నిరూపించండి







**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజు ఓర్వకల్లు మండలంలో మీడియా సమావేశం అయ్యారు వైసీపీ నాయకులు ZPTC రంగనాథ్ గౌడ్ ,MPP తిప్పన్న, పాలకొలను రమేష్ , MPTC సోమశేఖర్ , ఉప్పలపాడు మధు , హుస్సేనపురం మాజీ సర్పంచ్ చిన్న ,రంగన్న , శంకరప్ప , కాల్వ రమేష్, వారు మాట్లాడుతూ పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పై టిడిపి నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ప్రభుత్వం మీ చేతుల్లో ఉండగా నిజాలు బయటకు తియ్యండి అంటూ స్పష్టం చేశారు. టిడిపి నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి కాడ ఉన్నప్పుడు మీకు తెలియదా పార్టీ మారిన వాళ్లు కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారు కబ్జా అయితే నిరూపించండి గతంలో ఎలక్షన్ ముందర ఓట్ల కోసం కబ్జా అని అన్నారు మీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు ఇంతవరకు ఏ ఒక్కటి కూడా నిరూపించలేకపోయారు ఇంకా ఎన్నాళ్ళని చెప్పుకుంటూ ఉంటారు మీరు నిరూపించిన తర్వాత మా నాయకుడు పై గతంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇప్పుడు మాట్లాడే టిడిపి నాయకులు గతంలో వైసీపీలో ఉండి పదవులు పొంది రోడ్లు కాంట్రాక్టులు తీసుకుని చేసినప్పుడు తెలియదా, మీరు కూడా మాట్లాడుతున్నారు అంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం మా నాయకుడు రాంభూపాల్ రెడ్డి పైన లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరికే ఉండే ప్రసక్తే లేదు ఇప్పుడు మీ ప్రభుత్వం ఉంది మీరు కబ్జా అని నిరూపించండి ప్రతిసారి కబ్జా కబ్జా అని అనడం కాదు దాన్ని మీరు నిరూపించండి ఆ తర్వాత మాట్లాడండి, ఈ కార్యక్రమంలో వైసీపీ అభిమానులు కాటసాని అభిమానులు పాల్గొన్నారు

# ఉయ్యాలవాడ గ్రామంలో సోలార్ రావడం లేదని కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి చెప్పారు



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ సోలార్ సంబంధించి కర్నూలు కలెక్టర్ సిరి కి అర్జీ ఇవ్వడం జరిగింది.. కలెక్టర్ స్పందించి వెంటనే MRO కి ఫోన్ చేసి మంగళవారం ఉదయం ఉయ్యాలవాడ లో camp పెట్టి... ఉయ్యాలవాడ కు సోలార్ ఏమి రావడం లేదు ఎవరు భయపడవద్దు , ఎవరు సంతకాల చేయవద్దు.. ఇవ్వన్నీ ఒట్టి మాటలు అని చెప్పండి.. కలెక్టర్ MRo కి ఈ విషయం చెప్పడం జరిగింది అక్క. అక్క మా ఊరు తరుపున మరియూ నా తరుపున మీకు పాదాభివందనం ఉయ్యాలవాడ గ్రామ రైతులు తెలిపారు

# నంద్యాల ఐఎంఏ ముందస్తు క్రిస్మస్ వేడుకలు

## అత్యున్నత మానవతా విలువలు బోధించిన మహనీయుడు జీసస్: డాక్టర్ రవి కృష్ణ






**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో,నంద్యాల క్రిస్టియన్ వైద్యుల నిర్వహణలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ కె.ఈ.పి. వీ. రాజశేఖర్, సభ్యులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిషోర్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు.ముందుగా డాక్టర్ రూఫస్, డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ మోనాలిసా వాద్య సంగీత బృందం సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతలను అలరించాయి.కర్నూలుకు చెందిన ప్రముఖ యూరాలజీ వైద్యులు డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్ ప్రధాన వక్తగా పాల్గొని క్రిస్మస్ పర్వదిన సందేశాన్ని అందించారు. ఆండ్రూస్ జేసుదాస్ మాట్లాడుతూ మానవ లోకాన్ని రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారని,మానవాళిని కాపాడడం కోసం సిలువ వేయబడి రక్తం చిందించారని, ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహాయపడే గుణం అలవర్చుకోవాలని అన్నారు.ఎన్.ఎం.డి.ఫిరోజ్,డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రాజశేఖర్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాలను పరస్పరం గౌరవించడం అవసరమన్నారు. తమ తండ్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలో మతసామరస్యం నెలకొల్పడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు.క్రీస్తు ప్రేమ తత్వాన్ని, క్షమాగుణాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సంక్రాంతి వేడుకలు,రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహించుకోవడం మతాల మధ్య ఐకమత్యానికి దోహదం చేస్తుందని అన్నారు.

మీ శత్రువులను కూడా ప్రేమించండి,నిన్ను ద్వేషించు వారి కొరకు ప్రార్థించండి అన్న అత్యున్నత విలువలు జీసస్ ప్రబోధించారని అన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాజశేఖర్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వసుధ, డాక్టర్ మాధవి ప్రసంగించారు.వేడుకలలో ముగింపుగా అతిధులు, ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి, క్రిస్మస్ గీతాల నేపథ్యంలో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల తరఫున ఎన్ఎండి ఫిరోజ్, ప్రధాన వక్త డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల లను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల క్రిస్టియన్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల, డాక్టర్ రూఫస్, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఎస్తేర్ వందన, డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మోనాలిసా,నంద్యాల ఐఎంఏ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తైక్వాండో విజేతలకు అభినందన.

### అభినందించిన డాక్టర్ రవి కృష్ణ.

### మార్షల్ ఆర్ట్స్ క్రీడలు ఆత్మస్థైర్యం పెంచుతాయి: డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**నంద్యాలలో ఆదివారం స్థానిక పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో తైక్వాండో సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు సర్దార్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో బాలకృష్ణ మాస్టర్ శిక్షణలో విజేతలుగా నిలిచిన తైక్వాండో క్రీడాకారులను ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సోమవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులలో ఆత్మస్థైర్యం పెంచుతాయని,ఆత్మవిశ్వాసం ఇనుమడింప చేస్తుందని అన్నారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు నిరంతర సాధన ద్వారా రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణ ఇచ్చిన బాలకృష్ణ మాస్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు క్రమశిక్షణ తో,నిరంతర సాధన చేసి నైపుణ్యం పెంచుకోవడం క్రీడలలో విజయాలు సాధించడానికి దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, బాలకృష్ణ మాస్టర్,పతకాలు సాధించిన గీతామాధురి,గురు సుదక్ష, వైష్ణవి, అస్మా తబసుం, మేఘన,షారుక్ అహ్మద్, విష్ణు, సాయి కృష్ణ మోహన్ ,మహమ్మద్ అయాన్,గురు దశ్వంత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సచివాలయ సేవల్లో పురోగతి సాధించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## స్క్రబ్ టైఫస్‌పై గ్రామ స్థాయిలో అవగాహన తప్పనిసరి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలోని సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఈఓఆర్డిలతో గ్రామ సచివాలయ సర్వీసులు మరియు స్వామిత్వ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిటిజన్ ఈ-కెవైసీ విషయంలో నంద్యాల (అర్బన్), పాములపాడు, పగిడ్యాల, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, కొలిమిగుండ్ల, సిరివెళ్ల, చాగలమర్రి, బనగానపల్లె (రూరల్), ఆత్మకూరు మండలాల్లో పురోగతి తగ్గిందని, ఈ నెల 12లోపు పెండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. చిల్డ్రన్ విథౌట్ ఆధార్ నమోదు విషయంలో రుద్రవరం, బండి ఆత్మకూరు మండలాల్లో అధిక పెండింగ్ ఉన్నందున మహిళా కార్యదర్శులతో సమన్వయం చేసి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పాన్ అప్డేషన్‌లో నంద్యాల (అర్బన్), కొలిమిగుండ్ల, మహానంది, ఉయ్యాలవాడ మండలాల్లో పెండింగ్ ఉన్నదని, లక్ష్యాన్ని సమయానికి పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతాన్ని మెరుగుపరచాలని, రీవెరిఫికేషన్ ఆఫ్ జియో కోఆర్డినేట్స్‌లో ఇంకా 971 పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తిచేసి జిల్లాను మంచి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. జియో కోఆర్డినేట్స్, కౌశలం, మ్యాండేటరీ బయోమెట్రిక్స్ వంటి అంశాల్లో వందకు వంద శాతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లికి వందనం పథకంలో నగదు జమ కాకుండా ఉన్న అర్హులకు ఎన్పిసిఐ ఖాతాలు తెరిపించి చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో నంద్యాల (అర్బన్), సిరివెళ్ల, డోన్, బనగానపల్లె మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ పరిశీలనలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

**స్క్రబ్ టైఫస్‌పై తప్పనిసరిగా అవగాహన**

స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యవసాయ క్షేత్రాల్లో ఉండే సూక్ష్మ కీటకం కాటు వల్ల వస్తుందని, చర్మంపై నల్ల మచ్చ, దద్దుర్లు, తీవ్రమైన జ్వరం, నీరసం, తలనొప్పి, వణుకు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయని కలెక్టర్ వివరించారు. ఈ వ్యాధిని ఎలిసా పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చని, నిర్ధారణ అనంతరం డాక్సీసైక్లిన్, ఏజిత్రమైసిన్ టాబ్లెట్లతో చికిత్స పొందవచ్చని తెలిపారు. మండల స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు సూచించారు.

**స్వామిత్వం కార్యక్రమంలో వేగవంతమైన పురోగతి.**

స్వామిత్వా వెక్టరైజేషన్ ప్రక్రియను నిష్పత్తి తగ్గకుండా వేగంగా పూర్తిచేయాలని, 9(2) నోటీసులను త్వరగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పగిడ్యాల, గోస్పాడు, బనగానపల్లె, బండి ఆత్మకూరు మండలాల్లో పురోగతిని సాధించాలన్నారు.

# ఏపీఐఐసీ లో భూములు కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలి

### రైతుల భూములను పరిశీలన చేసి సమస్యను గుర్తించి రైతులకు న్యాయం చేయండి

### భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి నాగన్న

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**



సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఓర్వకల్ తాసిల్దార్ విద్యాసాగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి నాగన్న రామకృష్ణ రవికుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ మండలంలోని భూములను ఏపీఐఐసీ సంస్థకు బదలాయించి అనేక సంవత్సరాలు అవుతున్నా నేటికీ వెనకబడిన తరగతికి చెందిన రైతుల భూములకు నష్టపరిహారం రాక నానా అవస్థలు పడుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆవేదన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, గ్రామాలలో పలుకుబడి కలిగిన కొంతమంది మాట విని ఇదిగో వస్తాయి అదిగో వస్తాయి అంటూ కోర్టుకు వేశామంటూ మాయమాటలు చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు, ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారిగా రైతుల బాధలను గమనించి వారి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు

# కల్లూరుప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే





**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**

సోమవారం,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ వీకర్ సెక్షన్ కాలనీ లోని "ప్రాథమిక ఆరోగ్యకేంద్రం" ను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ జనార్ధన్ ఆచారి,రాష్ట బీసీ సెల్ కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,నాగేశ్వర రావు,ఖాదర్,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి

### పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 292 దరఖాస్తులు -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని. అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యంతో, నాణ్యతతో, నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన కలెక్టర్, రీఓపెన్ అయిన 592 దరఖాస్తులను ఒక వారం రోజుల్లో పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా %బాూబాూ%లో ఉన్న 1,797 దరఖాస్తులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ అర్జీల ఆడిట్‌ను నిరంతర ప్రక్రియగా తీసుకోవాలని, ప్రతి దరఖాస్తు ప్రగతి దశను అధికారులు స్వయంగా పర్యవేక్షించి ఆలస్యానికి తావు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజా నమ్మకాన్ని మరింత బలపరచాలని కలెక్టర్ తెలిపారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

పాణ్యం మండలం సుగాలిమెట్టకు చెందిన కత్రవత్ శేషిబాయి తమ పూర్వీకుల నుండి సాగు చేస్తున్న సర్వే నెం.430లోని రెండు ఎకరాల భూమిని ఆన్లైన్‌లో నమోదు చేసి, అడంగల్ మరియు పాస్‌బుక్ జారీ చేయవలెనని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

సంజాముల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన ఎం. సుశీలమ్మ తనకు పీఎం%-%కిసాన్, ఎన్టీఆర్ రైతు భరోసా నిధులు ఇప్పటివరకు అకౌంట్‌లో జమ కావడం లేదని తెలుపుతూ, సమస్యను పరిష్కరించవలసిందిగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన పి. శివశంకర్ రెడ్డి సర్వే నెం.350/1లో 0.15 సెంట్లు, సర్వే నెం.350/2లో 1.63 సెంట్లు కలిపి మొత్తం 1.78 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, అందులో 1.58 సెంట్లు మాత్రమే ఆన్లైన్‌లో నమోదు అయ్యాయని, మిగతా భూమిని కూడా ఆన్లైన్‌లో ఎంటర్ చేయవలసిందిగా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 292 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నన్నూరు గ్రామ ప్రజల శ్రేయస్సే ముఖ్యం

### కర్నూలు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శివరామ్

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**



సోమవారం ఓర్వకల్లు మండలంనన్నూరు గ్రామ ప్రజల శ్రేయస్సే ముఖ్యమని కర్నూలు జిల్లా పౌరసరఫరాల శాఖ ప్రత్యేక అధికారి శివరామ్ అన్నారు.ఈ మేరకు నన్నూరులో గతంలో గ్రామ నాయకులు,ప్రజలు గ్రామంలో ఉన్న 4 రేషన్ షాపులు పాత గ్రామంలో ఉండటం వలన బంగ్లా కాలని, బైరెడ్డి కాలని, రాగ మయూరి కాలనీ వాసులు 2 కిలో మీటర్లు దూరం నడిచి ప్రతి నెల సరుకులు తెచ్చుకొవడం ఇబ్బందిగా మారిందని మరియు గ్రామానికి అదనంగా 2 రేషన్ షాపులు కేటాయించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, ప్రజలు గత వారంలో ప్రజా పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు నేడు జిల్లా పౌరసరఫరాల శాఖ ప్రత్యేక అధికారి శివరామ్ గ్రామంలో పర్యటించి ప్రజల నుంచి విచారణ చేపట్టారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు తలారి విజేయుడు ,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కటిక హాసన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యస్.షంషుద్దీన్, పార్టీ నాయకులు మొల్ల మాబు, అయ్యన్న నూర్ అహ్మద్ ,గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# వీరాపూర్ ఏకగ్రీవ సర్పంచు పాలకవర్గాన్ని సత్కరించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ పట్టణం డిసెంబర్ 08, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో వీరాపూర్ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్ ఉప సర్పంచ్ దుంపల నర్సిరెడ్డి వార్డ్ మెంబర్స్ లావణ్య తొట్ల రెడ్డి అంజన్న నరేష్ మురళి మమత అమీర్ బి లాను సన్మానించారు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...వీరాపూర్ గ్రామానికి సంబంధించి దిండిగాల గంగు రామస్వామి వాస్తవంగా రామస్వామి గౌడ్ గతంలో సర్పంచిగా ఉన్నప్పుడే వీరాపూర్ గ్రామానికి సంబంధించి త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామానికి కావాల్సిన త్రాగునీటి సౌకర్యం కొరకు రాయికల్ రోడ్డుకు బాయి తవ్వించి నీటి సమస్యను పరిష్కరించారుఆనాడు గ్రామంలో రైతాంగానికి సంబంధించి విద్యుత్ లో వోల్టేజ్ ఉత్పన్నం కాకుండా 33/11 సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందిఒక విధంగా చెప్పాలి అంటే వీరాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం అయిన గతంలో రామస్వామి గౌడ్ సర్పంచ్ గా ఉన్న కాలంలో చేపట్టబడడం జరిగింది



మధ్యకాలంలో ఇతర ప్రజా ప్రతినిధులు వచ్చినప్పటికీ గ్రామంలో ఆశించినటువంటి ఏ విధమైన అభివృద్ధి చేపట్టబడలేకపోవడంతోని గ్రామస్తులు అందరూ కూడా మళ్లీ తిరిగి రామస్వామి గౌడ్ సర్పంచ్ అవుతూనే బాగుంటుంది అని గ్రామాన్ని ఐక్యంగా నిలబెడతారు గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడతారని భావనతోని మహిళ రిజర్వేషన్ కావడంతోనే వారి సతీమణి గంగు ను



ఏకగ్రీవంగా ఎంపిక చేయబడే విధంగా వార్డు సభ్యులు అందరూ కూడా ఏకగ్రీవంగా ఎంపిక కావడం ఉప సర్పంచ్ కుటుంబం నుంచి వచ్చినటువంటి నర్సారెడ్డి ఏకగ్రీవంగా సభ్యులు అందరూ ఎంపిక చేసుకోవడం అందరిని అభినందిస్తున్నాను అని జీవన్ రెడ్డి అన్నారు వీరాపూర్ గ్రామా అభివృద్ధికి మీతో పాటు నేను కూడా తోడ్పడతానని అయన అన్నారు

# రాష్ట్రస్థాయి "కుంగ్"ఫుడో పోటీలో పథకాలు సాధించిన రాయికల్ కు చెందిన"గంట్యాల హార్శిత్, హారిణి"

**రాయికల్ పట్టణం డిసెంబర్ 08, ( రిపబ్లిక్ న్యూస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో వీర కుంపు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కూంపు డో ఛాంపియన్ షీప్ -2025 లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన మణికంఠ కంప్యూటర్స్ మీసేవ నిర్వాహకుడు గంట్యాల ప్రవీణ్ లక్ష్మిశ్రీ దంపతుల కుమారుడు గంట్యాల హర్షిత్ స్వర్ణ పథకం గంట్యాల హరిణి వెండి పథకాన్ని సాధించి అందరి ప్రశంసలు పొందారు.

ఈ సందర్భంగా కుంగ్ ఫు డో మాస్టర్ కనుక ప్రభాకర్ తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల కృషి ఈ విజయానికి కారణమని అభినందించారు గంట్యాలా హర్షిత్ హరిణి లగెలుపు పట్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల రమేష్ బి జె పి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమా మల్లారెడ్డి రాయికల్ చెన్నకేశవనత స్వామిఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్ కోశాధికారి సాంబారు శ్రీనివాస్ గట్టు లక్ష్మి నర్సయ్య బాత్తిని బాబు గట్టి పెల్లి నరేష్ కుమార్ లు అభినందించారు



# స్టేట్ లెవెల్ కుంగ్ ఫు డో,కరాటే పోటీలలో రాయికల్కుచెందిన 16 మంది కి బంగారు పథకాలు




**రాయికల్ పట్టణం డిసెంబర్ 08, ( రిపబ్లిక్ న్యూస్)**
వేములవాడ లో వీర కుంపు అకాడమీ ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కూంపు కరాటే ఛాంపియన్ షీప్– 2025 లో కూంపు డో,మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ కనుక ప్రభాకర్, కనుక ప్రవీణ్ కుమార్ మరియు హరికృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన జగిత్యాల జిల్లా రాయికల్ కు చెందిన 18 మంది కూంపు డో విద్యార్థులకు 16 బంగారు పతకాలు, రెండు వెండి పథకాలు సాధించారు.
కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కూంపు డో , మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకోవడం వల్ల స్వీయ రక్షణలో ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.



# శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

## యాలాల మండల కేంద్రం లో పోలీసుల కవాతు

## తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య

**యాలాల.. డిసెంబర్ 8.(రిపబ్లిక్ న్యూస్).**
పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించడానికి అందరూ సహకరించాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య హెచ్చరించాడు. వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాలానుసారం పంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం తాండూర్ డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు.



ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరగడానికి అందరూ సహకరించాలని అన్నాడు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించరాదనీ గొడవలు చేసుకోకూడదని ఎవరూ కూడా గొడవలకు కారణమై జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నాడు. ఈ సందర్భంగా యాలాల మండల కేంద్రం లో మండల కేంద్రం పుర వీధుల గుండా పోలీసులు కవాతు నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నాడు. ఈ పోలీసు కవాతు లో తాండూర్ రూరల్ సీ. ఐ. ప్రవీణ్ కుమార్ రెడ్డి , తాండూర్ రూరల్ ఎస్సై లు యాలాల ఎస్సై విఠల్ రెడ్డి, పెద్దేముల్ ఎస్సై శంకర్, కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్, బషీరాబాద్ ఎస్సై నౌమన్ అలీ , క్విక్ రియాక్షన్ టీం, ఆ ర్మ్ డ్ రిజర్వు ఫోర్స్, జిల్లా హెూమ్ గార్డ్స్ పోలీసులు ఉన్నారు.

# పద్యపఠనం విద్యార్థులచే అభ్యాసం చేయించాలి

## - జిల్లా విద్యాధికారి రాము

### -రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వ్యాస భారత రత్నమాల పద్య పుస్తకం అందజేత




**రాయికల్ పట్టణం డిసెంబర్ 08, ( రిపబ్లిక్ న్యూస్)**డిసెంబర్ 16న నిర్వహించేకంచి మహాస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సౌజన్యంతో ప్రచురితమైన తెలుగు వ్యాస భారతం రత్నమాల పుస్తకాన్ని సోమవారం జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము కుజగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము మాట్లాడుతూ మహాకవి బమ్మెర పోతన రచించిన మహాభాగవతం, నన్నయ్య తిక్కన ఎర్రనలు కవిత్రయం రచించిన వ్యాసభారతం లోని ఎంపిక చేసిన తెలుగు పద్యాలు ఈ పుస్తకం లో ఉన్నాయని పద్యపఠనం వల్ల మానసిక ఆనందం తో పాటు రసానుభూతి కలుగుతుందని విద్యార్థులు పద్యాలను కంఠస్థం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ ఉపాధ్యాయులు పి.రమేష్ యస్.శోభ, సి ఆర్.పి. కె.రవీందర్ యం.డి.రాజమహ్మద్,అర్షియా ఫర్హిన్ తదితరులు పాల్గొన్నారు.

# జి ఎన్ ఎం ఎగ్జామ్స్ 14 డిసెంబర్ నాడు నిర్వహిస్తున్న ఎగ్జామ్ ను పోస్ట్ పోన్ చేయాలి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 8 ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి ఎన్ ఎం కోర్స్ ఎగ్జామినేషన్ ఈనెల 14వ తారీఖున నిర్వహించడంతో గ్రామాలలో ఉన్న యువతి యువకులు అదే రోజు గ్రామపంచాయతీలో ఎన్నికలు ఉండడంతో వాళ్లకు ఏం తోచని పరిస్థితి ఎందుకంటే కాబోయే బావి భారత పౌరులుగా ఉండాల్సింది వారే కాబట్టి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కావచ్చు అభ్యర్థికి ఓటు వేసే విషయంలో కావచ్చు అదే రోజు ఎలక్షన్ కమిషన్ ఎగ్జామ్ పెట్టడం దాన్ని ఎలక్షన్ అయిపోయిన తర్వాత ఎగ్జామ్ కండక్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ గారికి విజ్ఞప్తి చేస్తున్నారు

# మీ ఇంటి ఆడ బిడ్డగా అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న

## - నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా.

## -కొర్పోల్ కాంగ్రెస్ అభ్యర్థి హేమలత మైపాల్ రెడ్డి




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 8( రిపబ్లిక్ న్యూస్)**
చౌటాకుర్ మండల్ కొర్పోల్ఎన్నికలలో ముఖ్యమైన ఎన్నికలంటే గ్రామపంచాయతీ ఎన్నికలే రాష్ట్రానికి గుండెకాయ లాంటివని చెప్పుకోవచ్చు. రాష్ట్రానికి సీఎం ఎలాగో.. పల్లె పల్లె గ్రామాలకు సర్పంచులు సీఎంలే.వారు చెప్పిందే వేదం అని చెప్పుకోక తప్పదు. సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం దాటిన ఎన్నికలు జరగడంలో ఆలస్యం జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఉన్నత న్యాయస్థానాలు తీర్పునివ్వడంతో గ్రామపంచాయతీ సమర పోరు మొదలైంది . స్థానిక ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డగా నీ ముందుకు వస్తున్న యువతకు అవకాశం ఇవ్వాలనీ ఆమె అన్నారు. ఆందోల్ నియోజకవర్గం లో చౌటకూర్ మండలం లో ఉన్న కొర్పోల్ గ్రామంలో హేమలత మైపాల్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా హేమలత మైపాల్ రెడ్డి బరిలో నిలిచారు. ఈ గ్రామంలో కాంగ్రెస్ నుండి బరిలోకి దిగిన హేమలత మైపాల్ రెడ్డి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆమె అన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

## ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి

**మల్లాపూర్ డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం మల్లాపూర్ మండలంలో జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి ఆద్వర్యంలో ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పి సి ఈ వో మాట్లాడుతూపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార





వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి చిన్న అంశాన్ని,అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఈవో పి. నరేష్, ఎంపిడివో శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డాకూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ 8వ వార్డ్ అభ్యర్థి బేగరి ధనరాజ్. గెలుపు దిశగా దూసుకుపోతున్నాడు.



**అందోల్ ప్రతినిధి డిసెంబర్ 8( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ మండలం డాకూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎనిమిదవ వార్డ్ గా పోటీ చేస్తున్న బేగారి ధనరాజ్ ప్రచార కార్యక్రమంలో ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలను కలుపుకుంటూ ప్రచారంలో విశేష స్పందన పొందుతూ ఇప్పుడు ఎప్పటికీ ప్రజలే నాకు ముఖ్యం అంటూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంలో ఎనిమిదో వార్డ్ అభ్యర్థి అయినటువంటి బేగరీ ధనరాజ్ విజయం దిశగా దోసుకుపోతున్నాడని గ్రామ ప్రజల వినికిడి తెలిపారు.

# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు లారీలు ఢీకొని ఒకరు దుర్మరణం

**ఒంగోలు,డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్ద రెండు లారీలు ఢీకొడనంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. టమాటా లోడ్తో వస్తున్న మినీ లారీ, ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. రెండు లారీలు ఢీకొనడంతో ఆయిల్ ట్యాంకర్లో మంటలు చెలరేగాయి. దీంతో అందులోని డ్రైవర్ మంటల్లో కాలి మరణించాడు. ధర్మవరానికి చెందిన కుంపటి శేషయ్య అనే వ్యక్తి.. టమాటా లోడ్తో లారీలో అనంతపురం నుంచి రాజమండ్రికి వెళ్తున్నాడు. బేస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న లారీ టైరు పేలిపోవడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ బోల్తా పడగా.. ట్యాంకర్ లారీ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఆయిల్ ట్యాంకర్ లారీ డ్రైవర్ పైడికొండల దుర్గారావు(40) అందులోనే ఇరుక్కుపోయాడు.అతను బయటకు వచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ.. లారీలో మంటలు వ్యాపించి సజీవదహనమయ్యాడు. మృతుడి స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి. దుర్గారావు సోమవారం విశాఖ సమీపంలోని పరవాడ వద్ద చమురును లోడ్ చేసుకుని తాడిపత్రిలోని ఓ సిమెంటు పరిశ్రమలో అన్లోడ్ చేసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

# టిఆర్ఎస్ హయాంలోని డాకూర్ గ్రామం అభివృద్ధి.

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 8( రిపబ్లిక్ న్యూస్)**
జోగిపేట టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో డాకూర్ గ్రామం అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందిందని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మలి శ్రీనివాస్ అన్నారు. సోమవారం డాకూర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి అర్జునయ్య, టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సంపత్ రెడ్డితో కలిసి మాట్లాడారు.
పదేళ్ల కాలంలో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చామన్నారు.
గ్రామంలో గతంలో సర్పంచ్ గా, ఎంపిటిసిగా కాంగ్రెస్ పార్టీ




అభ్యర్థి ఉండి ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదని విమర్శించారు. పైగా తమ ఆయంలోని అన్ని అభివృద్ధి పనులు చేశామని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవ చేశారు. టిఆర్ఎస్ హయంలో గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లు రోడ్లు వైకుంఠధామాలు కమ్యూనిటీ హాల్లో ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వసంత్ రెడ్డికి గ్రామంలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారు ఎన్ని అబద్ధాలు చెప్పినా %ఎతీం% అభ్యర్థి భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరయ్య నాయకులు ఎల్లయ్య తదితరులు ఉన్నారు

# దగ్గుపాటి భారీ ఫ్లెక్సీ తో ఇద్దరు వ్యక్తులకు ప్రమాదం

## గాయపడిన వ్యక్తి మొహమంతా రక్తపుటేరులే -భయపడి స్పృహ కోల్పోయిన మరో వ్యక్తి

## గాయాలైన వ్యక్తులను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంలో వెళుతున్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. వివిధ పార్టీ నాయకులు మున్సిపాలిటీ అధికారుల అనుమతు లేకుండా నగరంలో ఎక్కడపడితే అక్కడ ఇష్టాసారంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధుల ఫ్లెక్సీలను ఎక్కడ ఏర్పాటు చేయాలో కనీస అవగాహన లేకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. దగ్గుబాటి ఫ్లెక్సీ తో ఇద్దరు స్కూటీలో జాతీయ రహదారిపై ప్రమాదం జరగడంతో తీవ్ర రక్త గాయాల పాలయ్యారు. ప్రమాదవశాత్తు ప్రాణాలతో బ్రతికి బట్ట కట్టారు.
గాయపడిన వ్యక్తులకు తీవ్ర రక్తస్రావానికి గురయ్యారు.
స్థానికులు హుటాహుటిన 108కి ఫోన్ చేయడంతో అక్కడ చేరుకున్న 108 సిబ్బంది బాధితుల్ని ప్రభుత్వాసుపత్రికి వెంటనే తరలించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భారీ ఫ్లెక్సీ ఏర్పాటుతో సోమవారం సాయంత్రం జాతీయ రహదారిపై ప్రమాదం చోటు చేసుకుంది. దగ్గుపాటి ఫ్లెక్సీ నిర్లక్ష్యంగా వేలాడదీయడంతో ఈ ప్రమాదం జరిగింది.
మున్సిపాలిటీ అధికారులు నగరంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ప్రమాదం సంభవించింది. వివిధ రాజకీయ పార్టీ నాయకులు నగరంలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. కమిషనర్ వీటి పై దృష్టి పెట్టి చర్యలు చేపట్టాల్సి ఉంది. ఏమాత్రం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపాలిటీ అధికారులపై ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అధికారులు ప్రమాదాలు జరగకముందే వాటిని పసిగట్టి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సి ఉంది. అందులో భాగంగా జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఏ పార్టీ నాయకులు వైనా , ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం. ఇలా జాతీయ రహదారి హైవే బ్రిడ్జి కు ప్రజా ప్రతినిధులు ఫ్లెక్సీల ఏర్పాటు చేసిన తీరును నగర ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధుల ఫ్లెక్సీలను ఎక్కడ ఏర్పాటు చేయాలో కనీస అవగాహన లేకుండా వ్యవహరించడం మున్సిపాలిటీ అధికారులకు సరైనది కాదు. ప్రజా ప్రతినిధుల ఫ్లక్సీ తో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారనే కనీస అవగాహన లేకుండా మున్సిపాలిటీ అధికారులు వ్యవహరించడం తీవ్ర విమర్శలను గుప్పిస్తుంది. ప్రచార ఆర్భాటాల వల్ల దగ్గుబాటి ఫ్లెక్సీతో ప్రమాదవశాత్తు వాహన జోధకులకు ఒకరికి తీవ్ర రక్తపు గాయాలవడంతో, మరొకరు ఫ్లెక్సీ ఇనుప చువ్వలు కింద స్పృహ తప్పి పడిపోయారు.వారిని ఉటావుటిన స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది.



### మున్సిపాలిటీ అధికారుల తీరు వైఫల్యం

నగరంలో వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలను ఎక్కడ ఏర్పాటు చేయాలో కనీస అవగాహన లేకుండా తమ విధులను మున్సిపాలిటీ అధికారులు నిర్వర్తించడం సరైనది కాదు. ఫ్లెక్సీలో ఏర్పాటుకు మున్సిపాలిటీలో చలానాలను కట్టి తమ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాకాకుండా నగరంలో ఇష్టానుసారంగా వివిధ రాజకీయ పార్టీలు కుల సంఘాల నాయకులు ఎక్కడబడితే అక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ అధికారులు స్పందించిన పాపానపోలేదు. నగరంలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీల ఏర్పాటు చేస్తుంటే... మున్సిపాలిటీ అధికారులు మాత్రం నిద్రమత్తు



వదలడం లేదు. కేవలం ప్రగల్బాలకు మాత్రమే .. నగరంలో ఎక్కడైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలనుకుంటే మున్సిపాలిటీ అనుమతి పొందాలని " పెద్ద అక్షరాలతో " కొటేషన్లు రాస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. కానీ నగర ప్రజలు నియమ నిబంధనలు పాటించాలని ఊదరగొడుతున్నారు. అధికారులు మాత్రం విధులను సక్రమంగా నిర్వర్తించకుండా
ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించకుండా కేవలం "మామూళ్ల మత్తు" లోనే మునిగితేలుతున్నారు.

### పర్యవేక్షణ లోపమే ప్రమాదాలకు కారణం

మున్సిపాలిటీ అధికారులు ప్రజా ప్రయోజనాలను కాలికొలికేసినట్లు ఈ సంఘటన అద్దం పడుతోంది.
అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితమయ్యారు.
ఫీల్డ్ లో ఉండాల్సిన అధికారులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పర్యవేక్షణ లేకుండా కింది స్థాయి సిబ్బందితో పనులను చేయిస్తూ పబ్బం గడుపుతున్నారు.
ప్రయా ప్రయోజనాలను గాలికి వదిలేసిన అధికారుల వల్ల నగర ప్రజలు గాయాల పాలవుతున్నారు. ప్రాణాలను అరి చేతులు పెట్టుకొని ప్రయాణాలు చేస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు ఏమి చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. నడిరోడ్డుపై ప్రమాదం జరిగి
ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న బాధితుల్ని చూసి స్థానికులు నిర్లక్ష్యంగా ఫ్లెక్సీలను బ్రిడ్జి కు ఏర్పాటుచేసిన వారిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
జాతీయ రహదారిపై వాహనదారులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణాలు చేయాల్సి వస్తోందని మండిపడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ మున్సిపాలిటీ అధికారులు ఫ్లెక్సీల ఏర్పాటులో నిర్లక్ష్య వైఖరిని వీడాలి.
అందులో భాగంగా నగరంలో ఇష్టాసారంగా ఎక్కడబడితే అక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వాటిని వెంటనే తొలగించి, అధికారుల ఆదేశాల ప్రకారం మాత్రమే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా నిర్వహణలో అలసత్వం వీడాలి.
అధికారులు చొరవ చూపి నియమ నిబంధనల ప్రకారమే నగరంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలి.

### ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు తీరు మారేనా

అధికారులారా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా నగరంలో ఫ్లెక్సీల ఏర్పాట్లను తొలుత గమనించండి. మున్సిపాలిటీ అధికారుల నియమ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించండి.
వివిధ రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, కుల సంఘాల, ప్రజాసంఘాల ఫ్లెక్సీలు ఇలా వివిధ రకాల ఫ్లెక్సీలు
నగరంలో స్థానికులు ఏర్పాటు చేసిన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోండి. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు తీరు మార్చుకోండి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా
నగర కూడళ్లలో, బహిరంగ ప్రదేశాలలో , డివైడర్లకు కొందరు ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుంటారు.
అయితే అవి భద్రంగా ఏర్పాటు చేశారా లేదా అన్నది దేవుడెరుగు .... కొన్ని రోజులు తర్వాత వాటిని గమనించి
ప్రమాదకరంగా మారిన వాటిని తొలగించాల్సి ఉంది.
కొందరు అధికారులు అలా తొలగించకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే
వాహనదారులు ప్రమాదానికి గురయ్యారనే వాటికి నిదర్శనమే జరిగిన సంఘటన. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులలో తీరు మారుతుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

---

# ఉద్రిక్తంగా మారిన విద్యార్థి ఉద్యమం

**ఫీజు పోరుపై లాఠీల హెూరు**

**విద్యార్థులపై ఖాకీ క్రౌర్యం**

**కొట్టుకుంటూ ఈడ్చి పడేసిన పోలీసులు**

**తాడేపల్లిలో అరెస్టు - దుగ్గిరాల తరలింపు**

**గుంటూరు ప్రతినిధి, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):**
వారు కరడుగట్టిన తీవ్రవాదులు కారు.. కాకలు తీరిన కిరాతకులు అంతకన్నా కాదు.. వారంతా విద్యార్థులు! ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసి తమ చదువుకు పట్టిన గ్రహణం తొలగించాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినా పోలీసులు వారిపై విరుచుకుపడ్డారు. పై నుంచి ఎవరో ఆదేశాలు జారీ చేసినట్లు ఒక్కసారిగా లాఠీలు ఝులిపించారు. ఖాకీ క్రౌర్యాన్ని విద్యార్థులకు రుచి చూపించారు. బూటు కాళ్ళతో కొట్టుకుంటూ.. రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి బలవంతంగా పోలీసు వ్యానులో కుక్కేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నప్పటికీ.. దాన్ని ఎలాగైనా భగ్నం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విద్యార్థులపై జులుం చేశారు. దొరికినోళ్ళను దొరికినట్లు చావబాదుతూ దొంగల మాదిరి పోలీసు వ్యానులో ఎక్కించి పలు స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయించుకుంటూ చివరికి దుగ్గిరాల పోలీస్ స్టేషన్కు తరలించారు.

### నారా వారి మాటలు - నీటి మీద మూటలు

**పానుగంటి ఫైర్**

ఈ సందర్భంగా వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు అబద్ధాలు వినీ వినీ మన రాష్ట్రంలో, "నారా వారి మాటలు – నీటి మీద మూటలు" అనే కొత్త సామెత పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు. అంతే కాక "అబద్ధం చెబితే అతికినట్లు ఉండాలి" అనే సామెత స్థానంలో "అబద్ధం చెబితే చంద్రబాబులా గోడ కట్టినట్లుండాలి" అని మార్చుకోవాల్సిన




దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు.
ఎన్నికలప్పుడు జగన్ గారి పథకాలు ఏవీ ఆపనని.. ఇంకా ఎక్కువగా సంక్షేమ పథకాలు అమలు చేస్తానని.. అందులో భాగంగానే విద్యార్థులకు క్రమం తప్పకుండా ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తానని చంద్రబాబు నమ్మబలికిన విషయాన్ని ఈ సందర్భంగా పానుగంటి చైతన్య గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సంక్షేమ పథకాల మాదిరిగానే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కూడా అటకెక్కించారని ఆరోపించారు. దీంతో ఆయన మాటలు నిజమని నమ్మిన నేరానికి, "కర్ర ఇచ్చి మరీ కొట్టిచ్చుకున్నట్లైంది" రాష్ట్రంలోని విద్యార్థి, యువజనుల దుస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు.
"ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా" అన్నట్టు చంద్రబాబు అందరి చెవిలో పూలు పెడితే.. ఆయన తనయుడు లోకేష్ ఏకంగా క్యాలీఫ్లవర్లే పెడుతున్నారని పానుగంటి చైతన్య విమర్శించారు. పాపం... విదేశాల్లో విద్యను అభ్యసించి వచ్చిన లోకేష్ సారధ్యంలో విద్యాశాఖ మరింత మెరుగవుతుందని ఆశించిన విద్యార్థులకు పూర్తి నిరాశే ఎదురైందని నిందించారు. ఆయన నేతృత్వంలో విద్యాశాఖ పూర్తిగా నిర్వీర్యమై, విద్యార్థుల బంగారు భవిషంతు అందకారమయమై పోయిందని ఆరోపించారు.
"ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా" అన్నట్టు చంద్రబాబు అందరి చెవిలో పూలు పెడితే.. ఆయన తనయుడు లోకేష్ ఏకంగా క్యాలీఫ్లవర్లే పెడుతున్నారని పానుగంటి చైతన్య విమర్శించారు. పాపం... విదేశాల్లో విద్యను అభ్యసించి వచ్చిన లోకేష్ సారధ్యంలో విద్యాశాఖ మరింత మెరుగవుతుందని ఆశించిన విద్యార్థులకు పూర్తి నిరాశే ఎదురైందని నిందించారు. ఆయన నేతృత్వంలో విద్యాశాఖ పూర్తిగా నిర్వీర్యమై, విద్యార్థుల బంగారు భవిష్యత్తు అంధకారమయమై పోయిందని ఆరోపించారు.
ఉట్టి కొట్టలేనోడు ఆకాశానికి ఎగిరిన చందాన ప్రజలకు అత్యవసరమైన విద్యా, వైద్యం సక్రమంగా అందించడం చేతకాదు కానీ.. అమరావతిని అమెరికా చేస్తాం.. తిరుపతిని వాషింగ్టన్ చేస్తాం.. వైజాగ్ను ఇస్తాంబుల్ చేస్తాం..అని ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం ఆకాశానికి నిచ్చెనలు వేస్తూ ఉంటారని పానుగంటి చైతన్య విమర్శించారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిన చంద్రబాబు సర్కారు, ఉన్నత విద్యను కూడా ఉసూరుమనిపించందని చెప్పడానికి ఈ 18నెలల కూటమి పాలనా సమయమే ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. ఓవైపు అప్పులు చేసి ఫీజులు కట్టలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటే.. మరోవైపు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులేమో జీతాలు లేక అన్నమో రామచంద్రా అంటూ అల్లాడిపోతున్నారని తెలిపారు.తమ ఫీజు కోసం విద్యార్థులు స్వయంగా కూలి పనులకు వెళుతున్న వాతావరణం ప్రపంచంలోనే ఎక్కడైనా చూసారా...? అని పానుగంటి చైతన్య నిలదీశారు. అటువంటి దౌర్భాగ్యకరమైన పరిస్తితులు ఏపీ అంతటా



తాండవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వైసీపీ హయాంలో ఎప్పటికప్పుడే ఫీజు రీయింబర్స్మెంట్ నగదు నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలో పడేవని.. గతేడాది ఎన్నికల కోడ్ రావడంతో జనవరి, ఫిబ్రవరి, మార్చికి సంబంధించిన డబ్బులు మాత్రమే ఆగిపోయాయని పానుగంటి చైతన్య వివరించారు. ప్రస్తుత కూటమి హయాంలో చూసుకుంటే.. ఈ డిసెంబర్ నాటికి మొత్తం 5600 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాల్సి ఉంటే ప్రభుత్వం విడుదల చేసింది కేవలం 700 కోట్లేనని ఆయన తెలిపారు. ఆ లెక్కన ఇంకా 4900 కోట్ల బకాయి అట్లాగే పేరుకుపోయి ఉందని ఆయన వెల్లడించారు. ఇక వసతి దీవెన కింద జగనన్న ప్రభుత్వం ఏటా ఏప్రిల్ మాసంలో 1100 కోట్లు విడుదల చేసిందని.. ఇంజనీరింగ్, డిగ్రీ చదివే విద్యార్థులకు ఏటా 20వేలు, పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు 15వేలు, ఐటిఐ విద్యార్థులకు 10వేలు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఇది కూడా 2024 ఏప్రిల్లో ఎన్నికల కోడ్ వలన ఆగిపోయినట్లు చెప్పారు. దీంతో 2025 ఏప్రిల్ నాటికి ఆ బకాయి 2200 కోట్లకు చేరుకుందన్నారు. అవీ ఇవీ కలుపుకుంటే మొత్తం 7100 కోట్ల రూపాయల మేర ఈ ప్రభుత్వం విద్యార్థులకు బాకీ పడిందని ఆయన తేల్చి చెప్పారు."ఆ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని అడుగుతుంటే అక్రమ కేసులు పెడుతున్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులతో కొట్టిస్తున్నారు. దీనిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో కూడా ఓపిక నశించి పోయింది. ఉరుము ఉరుము కలిసి ఉప్పెనలా మారి కూటమి ప్రభుత్వాన్ని కట్టగట్టి బంగాళాఖాతంలో కలిపే లోగా వెంటనే బకాయిలు విడుదల చేయాలి" అని పానుగంటి చైతన్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గంటి, రవి, పేటేటి నవీన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు వినోద్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కోమల సాయి, ఒంగోలు జిల్లా అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మంగళగిరి




అధ్యక్షుడు సందీప్, గుంటూరు నగర అధ్యక్షుడు రవి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు కరీం, కిరణ్, రాజేష్, సతీష్, అజయ్, రామకృష్ణ, మస్తాన్, ప్రభు, హరి, సుభాని, బాలు, అబ్బాస్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## ఇండిగో సంక్షోభం వెనక

# కుట్ర కోణం ఉందా ?

**హైదరాబాద్, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క




ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దేశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమానాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్ధరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

### ఎమ్మెల్యే ప్రివిలేజ్ వ్యవహారం

## ఎమ్మెల్యేల పట్ల అగౌరవం తగదని కమిటీ హెచ్చరిక

**అమరావతి, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ సోమవారం భేటీ అయ్యింది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్లాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా అని కమిటీ మండిపడింది.




తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019-24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గి ప్రోటోకాల్ పాటించలేకపోయామని అధికారులు వివరణ ఇచ్చారు. కమిటీని క్షమాపణలు కోరి, తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు

### మల్కాజిగిరి ప్రాంతంలో

## మరో రియల్టర్ హత్య





**హైదరాబాద్, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీలవల పాతబస్తీలో ఓ రియల్టర్ హత్యకు గురయ్యాడు. వరుస హత్యలు, దాడులతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా మల్కాజిగిరిలో జరిగిన రియల్టర్ హత్య కలకలం రేపింది. సోమవారం ఉదయం మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. వెంకటరత్నం అనే రియల్టర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. స్కూటీపై వెళ్తున్న వెంకటరత్నంను వెంబడించిన గుర్తుతెలియని వెక్తులు.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, వెంకటరత్నంపై ధూల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు గుర్తించారు. జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఆయనను ప్రత్యర్థులే చంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# త్వరలో వందేభారత్ స్లీపర్స్

**ప్రారంభానికి ముమ్మరంగా ప్రయత్నాలు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన .వందే భారత్ రైళ్లు దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు దూసుకెళ్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను సైతం పట్టాలెక్కించబోతున్నది. ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ-పాట్నా మార్గంలో నడువనున్నది. డిసెంబర్ చివరి నాటికి ఈ రైలు రాకపోకలు సాగించే అవకాశాలున్నాయి. ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి. ఈ రైలును ప్రారంభోత్సవం కోసం ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నివేదిక ప్రకారం..



బెంగళూరులోని బీఈఎంఎల్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో తయారవుతున్న ఈ వందే భారత్ స్లీపర్ రెండు రేక్‌లలో ఒకటి ఇప్పటికే పూర్తయ్యింది. తొలి రేక్ డిసెంబర్ 12న ఉత్తర రైల్వేకు బయలుదేరుతుంది. ఆ తర్వాత ఢిల్లీ-పాట్నా మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలులో 16 కోచ్‌లు 827 బెర్త్‌లో ఉంటాయి. ఇందులో 611 థర్డ్ ఏసీ, 188 సెకండ్ ఏసీ, 24 ఫస్ట్ ఏసీ బెర్తులు ఉంటాయి. ఈ రైలును అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు. రైలులో ఆటోమేటిక్ డోర్లు, బయో టాయిలెట్స్, సీసీటీవీ కెమెరాలు, వ్యక్తిగత రీడింగ్ లైట్లు, ప్రీమియం క్వాలిటీతో సౌకర్యవంతమైన ఇంటీరియర్ ఉంటుంది. ఈ రైలు గంటకు గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగంతో నడిచేలా రూపొందించారు. ఇందులో కవచ్ సిస్టమ్, క్రాష్ రెసిస్టెంట్ స్ట్రక్చర్ వంటి అధునాతన భద్రత టెక్నాలజీ అమర్చారు. అవసరమైతే కోచ్ సంఖ్యను 24కు పెంచనున్నారు. ఢిల్లీ-రాజేంద్రనగర్ మార్గంలో తేజస్ మార్గంలో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వారంలో ఆరు రోజులు రాకపోకలు సాగిస్తుంది. రైలు సాయంత్రం పట్నా రాజేంద్రనగర్ టెర్మినల్ నుంచి సాయంత్రం బయలుదేరి ఉదయం ఢిల్లీకి చేరుకుంటుంది. తిరిగి తేజస్ రైలు తరహాలోనే నడుస్తుంది. నెలాఖరు నాటికి వందే భారత్ స్లీపర్ రైలును రెగ్యులర్‌గా నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా దానాపూర్ డివిజన్ ధ్రువీకరించింది.

## మావోయిస్టులకు మరో దెబ్బ

**కీలక నేత రాంధెర్‌తో పాటు పలువురు లొంగుబాటు**

**రాయ్‌పూర్, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కీలక నాయకుడు, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంధెర్ కూడా ఉన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలిపిన ఎంఎంసీ జోన్‌లో రాంధెర్ కీలకంగా పని చేస్తున్నారు. మావోయిస్టు అగ్రనేత శీఘ్రనేత మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఎంఎంసీ బాధ్యతలన్నీ రాంధెర్ చూసినట్లు పోలీసులు వెల్లడించారు. తాజాగా లొంగిపోయిన రాంధెర్‌పై రూ.3 కోట్ల రివార్డు ఉందని పోలీసులు ప్రకటించారు. రాంధెర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నక్సల్ క్రియాశీలతను గణనీయంగా తగ్గిస్తుందని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవలి నెలల్లో వివిధ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతుండటం గమనార్హం. మావోయిస్టు నాయకత్వంలో అంతర్గత విభేదాలు, భద్రతాదళాల ఆపరేషన్ల కఠినతరం, ప్రభుత్వ పునరావాస పథకాలు వంటి పరిణామాలు పెద్ద సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటుకు కారణమైనట్లు అధికారులు అభిప్రాయపడ్డారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణ

**సిఎం రేవంత్‌కు ఆహ్వానం పలికిన రోబో**

**హైదరాబాద్, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభమైంది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులకు స్వాగతం పలకడంతో పాటు గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాలను అందరికీ వివరిస్తోంది రోబో. ఇక గ్లోబల్ సమ్మిట్‌కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా రోబో హాయ్ అంటూ పలకరించింది. తిరిగి ముఖ్యమంత్రి కూడా రోబోకు హాయ్ చెబుతూ ముందుకు సాగారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఈ రోబో అందరినీ ఆకట్టుకుంటోంది. అలాగే గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలించారు. ముఖ్యమంత్రితో సినీ నటుడు నాగార్జున కూడా ఉన్నారు. అతను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్ ఆరంభ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ రంగాలకు చెందిన దేశ, విదేశాల ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ రైజింగ్‌పై ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌ను వేదికపై ప్రదర్శించారు.

## సిద్ధరామయ్య ఎన్నికపై సవాల్

**నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది.

రిపబ్లిక్






# అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా సిద్ధం

యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, సినిమా రంగంలో పని గంటలపై జరుగుతున్న చర్చపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు నటీమణులు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామని చెప్పడంపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. సినిమా పరిశ్రమలో అందరికీ ఒకేరకమైన నియమాలు వర్తించవని, పని గంటలనేది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని ఆమె అన్నారు.తాను నటించిన కొత్త తమిళ చిత్రం 'వా వాతియార్' ప్రమోషన్‌లో భాగంగా ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడారు. "సినిమాలో అందరి పని విధానం ఒకేలా ఉండదు. ప్రతి ఒక్కరూ విభిన్నంగా ఉంటారు. ముఖ్యంగా నటీమణులు తమ జీవనశైలి, పని విషయంలో చాలా స్పష్టతతో ఉంటారు. కాబట్టి, ఎవరికి ఏది సౌకర్యంగా ఉంటుందనే దానిపైనే ఇది ఆధారపడి ఉంటుంది" అని ఆమె వివరించారు.తన వ్యక్తిగత అభిప్రాయం గురించి చెబుతూ, "నాకు ప్రస్తుతం కుటుంబ బాధ్యతలు తక్కువ. శక్తి ఉన్నంతవరకు అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా నేను సిద్ధం. నేను ఒక డైరెక్టర్ అనుకూల యాక్టర్‌ను. 13 గంటలు నేను సెట్‌లో ఉండాలని దర్శకుడు కోరుకుంటే కచ్చితంగా ఉంటాను. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒకేసారి హైదరాబాద్, చెన్నైలలో డబుల్ షిఫ్టులు కూడా చేశాను. అయితే, ఎవరైనా తక్కువ గంటలు పనిచేస్తామంటే దాన్ని నేను తప్పుగా చూడను... అది వారి అభిప్రాయం" అని కృతి పేర్కొన్నారు.

పని గంటల విషయంలో నటీనటులు, దర్శకనిర్మాతలు ముందే మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యలు రావని ఆమె సూచించారు. "ఒక నటి ఎన్ని గంటలు పనిచేయగలదో ముందే దర్శకనిర్మాతలకు తెలిస్తే, అందుకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుంటారు. లేదంటే మరో నటిని ఎంచుకుంటారు. కాబట్టి, ముందస్తు చర్చలే ఈ సమస్యకు ఉత్తమ పరిష్కారం" అని కృతి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు.

## దూసుకుపోతున్న 'దురంధర్' ..

# 3 రోజుల్లో 100 కోట్లు!



బాలీవుడ్ సినిమా ఒకటి ఇప్పుడు బాక్సాఫీస్ ను ఒక ఊపు ఊపేస్తోంది. యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు ఈ సినిమాను గురించే మాట్లాడుకుంటున్నారు. అంతగా వాళ్లను ఆకట్టుకున్న సినిమానే 'దురంధర్'. రణ్ వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి ఆదిత్య ధర్ దర్శకత్వం వహించాడు. టైటిల్ తోనే ఈ సినిమా అందరిలోను ఆసక్తిని పెంచుతూ వెళ్లింది. పోస్టర్స్ తోనే ఈ సినిమాపై అంచనాలు .. నమ్మకాలు పెరుగుతూ వెళ్లాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 5వ తేదీన భారీ స్థాయిలో విడుదలైంది. తొలి ఆటతోనే ఈ సినిమా హిట్ టాక్ ను తెచ్చుకుంది. యాక్షన్ డ్రామా ఆడియన్స్ కి ఒక రేంజ్ లో కనెక్ట్ అయిందనే టాక్ వినిపించింది. టాక్ కి తగినట్టుగానే రోజు రోజుకీ వసూళ్లు పెరుగుతూ వెళ్లాయి. అలా వీకెండ్ పూర్తయ్యేనాటికి ఈ సినిమా 118 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది.

రణ్ వీర్ ఇంతకు ముందు చేసిన సినిమాలలో, 'పద్మావత్' .. 'సింబా' సినిమాలు తొలి మూడు రోజులలో 75 కోట్ల వసూళ్లను దాటాయి. ఆ రెండు సినిమాల వసూళ్లను అధిగమిస్తూ, ఈ సినిమా 100 కోట్ల వసూళ్లను దాటేయడం విశేషం. ఈ సినిమా జోరు చూస్తుంటే మరిన్ని రికార్డులను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రత్యేకమైన ఆకర్షణగా ఈ సినిమాలో సంజయ్ దత్ .. అర్జున్ రాంపాల్ .. అక్షయ్ ఖన్నా .. సారా అర్జున్ కనిపించనున్నారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను భారీ రేటుకు 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది.

## టాలీవుడ్ లోకి హీరోగా ఎంట్రీ ఇస్తున్న

# నివేదా థామస్ సోదరుడు




టాలీవుడ్‌లో మరో నూతన కథానాయకుడు అడుగుపెడుతున్నాడు. 'జై లవకుశ', 'జెంటిల్ మెన్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా థామస్ సోదరుడు నిఖిల్ థామస్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆయన నటిస్తున్న తొలి చిత్రానికి 'బెంగళూరు మహానగరంలో బాలక' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.

మహి – రాజ్ దర్శక ద్వయం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బెంగళూరు నేపథ్యంలో సాగే ఈ కథకు సంబంధించిన పోస్టర్‌ను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. పవన్ కల్యాణ్ 'పంజా' సినిమా ఫస్ట్ లుక్, సత్యం కంప్యూటర్స్, 'కొలవెరి డి' పాట వంటి అంశాలను పోస్టర్‌పై పొందుపరచడంతో ఇది ఒకప్పటి కాలాన్ని ప్రతిబింబించే కథగా తెలుస్తోంది. సయా క్రియేషన్స్, ఫాల్కన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అఖిల్ యమ్మన్నగారి, ఎంఎస్ఎన్ మూర్తి, సీహెచ్ వీ శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సాంకేతిక బృందం కూడా బలంగా ఉంది. ఇటీవల విజయవంతమైన 'మ్యాడ్', 'జాతిరత్నాలు' చిత్రాలకు రచయితగా పనిచేసిన ప్రవీణ్ పట్టు స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తుండటం విశేషం. విశ్వదీప్ సంగీతం సమకూరుస్తుండగా, మల్లు నాయక్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని నిర్మాతలు తెలిపారు.

# 20 నిముషాల పాటు వెంకీ సందడి

## దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి.



ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు.ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల

ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి.కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్‌ఆర్ ధ్రువన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి



## లైంగిక దాడి కేసులో నటుడు

# దిలీప్ ను నిర్దోషిగా తేల్చిన కోర్టు



మలయాళ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ నటుడు దిలీప్ ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. ఇప్పటికే బెయిల్ పై బయట ఉన్న నటుడికి ఈ తీర్పుతో ఊరట లభించింది. 2017లో దిలీప్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రముఖ నటి ఫిర్యాదు చేయడం ఇండస్ట్రీని కుదిపేసింది. నటి ఫిర్యాదుతో దిలీప్ ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆయనను జైలుకు తరలించారు. తర్వాత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన దిలీప్ బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా కేరళలోని ఎర్నాకుళం కోర్టు ఈ రోజు తీర్పును వెలువరిస్తూ దిలీప్ ను నిర్దోషిగా ప్రకటించింది. 2017 ఫిబ్రవరి 17న ప్రముఖ మలయాళ నటి త్రిసూర్ నుంచి కొచ్చికి కారులో ప్రయాణిస్తుండగా కొందరు దుండగులు ఆమె వాహనాన్ని అడ్డగించారు. కదులుతున్న కారులోనే ఆమెను రెండు గంటలపాటు లైంగికంగా వేధించారు. ఈ దాడిని వీడియో తీసి, ఆమెను అవమానించేందుకు ప్రధాన నిందితుడు 'పల్సర్' సునీల్ (పల్సర్ సునీ) ప్రయత్నించాడు. ఇందుకోసం రూ. 1.5 కోట్లకు సునీల్ బృందంతో నటుడు దిలీప్ డీల్ కుదుర్చుకున్నారని ఆరోపణలు వచ్చాయి.